తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ
మంగళవారం 29-10-2024
పేజీలు : 16





రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

## సెట్విన్ సంస్థ అభివృద్ధికి

# ప్రభుత్వం అండగా ఉంటుంది

## బోరంచ ఎత్తిపోతల తో మనూరు ,రేగోడు మండలాలు

# సస్యశ్యామలం

- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ
- రూ.430.50 లక్షలతో నిర్మించనున్న   లక్షలతో నిర్మించనున్న ఎత్తిపోతల పథకం రెండు ఫీల్డ్ గ్రావిటి మెయిన్స్ కి శంకుస్థాపన
- గ్రావిటీ మెయిల్ ద్వారా మనూరు మండలంలో 2900 ఎకరాలకు సాగునీరు.
- రూ.259 లక్షలతో నిర్మించనున్న గ్రావిటీ మెయిన్ ద్వారా రేగోడు మండలంలో 500 ఎకరాలకు సాగు నీరు
- ఆరు మాసల్లో పనులు పూర్తి చేసి చెరువులు నింపాలి
- బోరంచ నల్ల పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే



మారుమూల నారాయణఖేడ్ నియోజకవర్గం బోరంచ లో నిర్మించనున్న ఎత్తిపోతల పథకం ద్వారా రేగోడు మనూర్ మండలాలు సస్యశ్యామలం అవుతాయని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు.సోమవారం బోరంచలో నిర్మించనున్న ఎత్తిపోతల పథకం ఫీల్డ్ గ్రావిటీ మెయిన్స్ కు మంత్రి దామోదర్ రాజనర్సింహ జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బోరంచలో మొదటగా మంత్రి దామోదర్ రాజనర్సింహ ఎంపీ సురేష్ షట్కర్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి లు జిల్లాలోని ప్రధాన దేవాలయమైన బోరంచ నల్ల పోచమ్మ దేవాలయం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

సంగారెడ్డి , , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-










## వృద్ధురాలిని మోసగించి మూడు ఎకరాల

# పొలం రిజిస్ట్రేషన్

- గట్టు ఎమ్మార్వో ఆధ్వర్యంలో ..
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన
- రైతులకు సహాయం చేయాల్సిన అధికారులే మోసం చేస్తున్నారు
- లంచం ఇస్తే ఏమైనా చేయగలం
- మాకు పైసలు మీకు పని


జోగులాంబ గద్వాల్ జిల్లా గట్టు మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సంఘటన వృద్ధురాలని మోసగించి రిజిస్ట్రేషన్  గట్టు తహసీల్దార్ కార్యాలయం ఎదుట బాధితులు ఆందోళన చేయడంతో తెలుగులోకి రావడం జరిగింది.

గద్వాల్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 28: వివరాల్లోకి వెళ్ళినట్లయితే  గట్టు మండలం పెంచికలపాడు  గ్రామానికి చెందిన 75 సంవత్సరాల వృద్ధురాలు మాలా తిమక్క భర్త మునెప్ప,గ్రామ శివారులో సర్వేనెంబర్  283/111.282/1ఎ. 2,29 రూ 30 లక్షల విలువ చేసే మూడు ఎకరాలు తిమ్మక్కకు ఇద్దరు కొడుకులు. వారందరూ మరణించడంతో ఇద్దరు  కోడండ్లు మరియు వారికి ఇద్దరు కూతుర్లు ఉన్నారు మూడో కూతురికి  పెళ్లి చేయడానికి గత ఆరు నెలల క్రితం పెళ్లికి లక్ష రూపాయలు అప్పు కొరకు ప్రయత్నిస్తుండగా ఈ నేపథ్యంలో తిమ్మక్క వాళ్ళ బావ మాల అడవి రంగన్న కుమారుడు అయినటువంటి మాల నాగరాజు తిమ్మక్క ఇంట్లో  ఎవరు లేని సమయంలో  తిమ్మక్కని కలిసి నీకు నేను డబ్బులు ఇస్తాను అని నమ్మపలికాడు నేను నీకు డబ్బులు ఇవ్వాలంటే

మిగతా 2లో

# బోరంచ ఎత్తిపోతల తో మనూరు ,రేగోడు మండలాలు సస్యశ్యామలం

సంగారెడ్డి , అక్టోబర్ 28 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :- మారుమూల నారాయణఖేడ్ నియోజకవర్గం బోరంచ లో నిర్మించనున్న ఎత్తిపోతల పథకం ద్వారా రేగోడు మనూర్ మండలాలు సస్యశ్యామలం అవుతాయని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సోమవారం బోరంచలో నిర్మించనున్న ఎత్తిపోతల పథకం ఫీల్డ్ గ్రావిటీ మెయిన్స్ కు మంత్రి దామోదర్ రాజనర్సింహ జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బోరంచలో మొదటగా మంత్రి దామోదర్ రాజనర్సింహ ఎంపీ సురేష్ షట్కర్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి లు జిల్లాలోని ప్రధాన దేవాలయమైన బోరంచ నల్ల పోచమ్మ దేవాలయం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వేద పండితులు, ఆలయ పూజారులు మంత్రి, ఎమ్మెల్యే, ఎంపీలకు పూర్ణకుంభంతో స్వాగతం పలుకి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మంజీరా నదిపై ఆలయ సమీపంలో నిర్మించనున్న బోరంచ ఎత్తిపోతల పథకం ఫీల్డ్ గ్రావిటీ మెన్స్ కు మంత్రి శంకుస్థాపన చేశారు . రూ.430.50 లక్షలతో నిర్మించనున్న ఫీల్డ్ మెయిన్ గ్రావిటీ ద్వారా మనూరు మండలంలో బోరంచ, టి లింగంపల్లి, తాటిపల్లి, సింధు గ్రామాలలో చెరువులు నింపడం ద్వారా 2900 ఎకరాలకు సాగునీరు అందుతుందని మంత్రి తెలిపారు. రు.259 లక్షలతో నిర్మించనున్న ఫీల్డ్ మెయిన్ గ్రావిటీ ద్వారా రేగోడు మండలంలోని రేగోడు, చౌటుపల్లి, మరుపల్లి, కొత్వాలపల్లి గ్రామాలలో చెరువులు నిందింపడం ద్వారా సుమారు 500 ఎకరాలకు సాగునీరందరున్నట్లు తెలిపారు.అనంతరం పంపు హౌస్ ను పరిశీలించి మోటర్ స్విచ్ ఆన్ చేసారు. ఈ రెండు ఫీల్డ్ మెయిన్ గ్రావిటీల ద్వారా 3400 ఎకరాలకు సాగునీరు అంది ఈ ప్రాంతం మొత్తం సస్యశ్యామలం అవుతుందన్నారు.ఇక్కడి పొలాలకు తగినంత నీరు అందడంతో స్థానిక రైతులకు బంగారు పంటలు పండే అవకాశం కలుగుతుందన్నారు.ఈ ప్రాజెక్టు పరిధి గ్రామాల ప్రజలు , రైతుల ఆర్థిక అభివృద్ధికి ఈ ప్రాజెక్టు దుహదపడుతుందని ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంత రూపురేఖలే మారిపోతాయని మంత్రి తెలిపారు. ఎత్తిపోతల పథకం నిర్మాణం ద్వారా ఈ ప్రాంత వ్యవసాయ పద్ధతులు మెరుగుపడతాయి, దీంతో రైతుల ఆదాయం కూడా పెరుగుతుంది. తద్వారా రైతులు ప్రజల జీవితాల్లో వెలుగులు నిండుతాయని మంత్రి తెలిపారు.బోరంచ ఎత్తిపోతల పథకం ద్వారా పంటలకు తగినంత నీరు అందుతుందని స్థానిక రైతులు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.





ఈ ప్రాజెక్టు రైతులకు పంటల సాగులో ఎప్పటికప్పుడు నీటిని అందించేలా సహకరిస్తుంది. ముఖ్యంగా, వర్షాభావంతో ఇబ్బంది పడుతున్న ప్రాంతాలకు ఇది రక్షణ కల్పించే ఒక పెద్ద మార్గం అవుతుంది.

ఈ కార్యక్రమం పాల్గొన్న రైతులు ఈ పథకం ద్వారా పంటలకు నీటి లభ్యత పెరగడం వల్ల అధిక దిగుబడులు పొందవచ్చునని రైతులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో అశోకచక్రవర్తి, డి ఎస్ పి వెంకట్ రెడ్డి, డి ఈ జలెందర్, ఏ ఈ విధ్యావతి, తహసీల్దార్ వెంకట స్వామి, ఈ ఈ విజయ కుమార్, నారాయణఖేడ్, అందోల్ నియోజకవర్గం లోని వివిధ మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## వృద్ధురాలిని మోసగించి మూడు ఎకరాల

# పొలం రిజిస్ట్రేషన్

మొదటి పేజీ తరువాయి

పాసుబుక్కు మరి కొన్ని పేపర్ల మీద సంతకాలు పెడితే డబ్బులు ఇస్తానని గట్టు ఎమ్మార్వో ఆఫీస్ కు తీసుకు పోవడం జరిగింది అని తిమ్మక్క తెలపడం జరిగింది.అక్కడ ఏం జరుగుతుందో నాకేం తెలియదు అని తెలపడం జరిగింది.వారసత్వంగా ఉన్నటువంటి పొలాన్ని కుటుంబంలో ఉన్నటువంటి వ్యక్తులు ఎవరైతే ఉన్నారో అలాంటి వ్యక్తులు సంతకాలు లేకుండ ఎమ్మార్వో కూడా ఎలాంటి ఇన్ఫర్మేషన్ మరియు తిమ్మక్కను కూడా సంతకాలు పెడుతున్న సమయంలో మీరు పొలంను నాగరాజు వాళ్ళ అక్క కూతురికి మీ పొలంను అమ్ముతున్నారా లేదా అని అడగలేదు దీనికంతా కారణం ఎమ్మార్వో మరియు కొందరు పైరవీకారులే కలిసి మూడు ఎకరాల పొలాన్ని దొంగతనంగా రిజిస్ట్రేషన్ చేయించారని వృద్ధురాలు ఆరోపించారు,ఆలస్యంగా కుటుంబ సభ్యుల దృష్టికి రావడంతో కుటుంబ సభ్యులు ఎమ్మార్వో కార్యాలయానికి వెళ్లి ఆరా తీయగా.నాగరాజు వాళ్ళ అక్క అయినటువంటి రంగమ్మ కూతురు అయినటువంటి మునెమ్మ,పేరుట రిజిస్టర్ కావడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు.మూడు ఎకరాల పొలం అమ్మినట్లు తిమ్మక్క మనవరాలు చూడడంతో ఈ మోసం బయటపడింది.

ఆ కే మునెమ్మ పేరుపై రిజిస్ట్రేషన్ అయిందని ఎమ్మార్వోతెలిపారు.కుటుంబ సభ్యులు ఎవరు లేకుండా ఎలా రిజిస్ట్రేషన్ చేస్తారని తహసీల్దార్‌ను బాధితులు నిలదీశారు. తమకు న్యాయం చేయాలంటూ తహసీల్దార్ ఆఫీసు ఎదుట వారి కుటుంబీకులు ఆవేదన తెలిపారు.ఎమ్మార్వో మాట్లాడుతూ..ఫ్యామిలీ నెంబర్ సర్టిఫికెట్ లేకున్నా రిజిస్ట్రేషన్.

ధరణి పోర్టల్‌లో ఉంటే రిజిస్ట్రేషన్ చేయొచ్చు. రోజూ కార్యాలయంలో 15 నుండి 30 రిజిస్ట్రేషన్లు అవుతాయి. ప్రతిదీ వివరంగా తెలుసుకోవడానికి సమయం సరిపోదు. అయితే వృద్ధురాలికి అంత తానేనంటూ నాగరాజు తెలపడంతో రిజిస్ట్రేషన్‌చేశామని తెలపడం జరిగింది, అనంతరం బాధితులమైన మేము ఏ విధంగా చేసినారు అని మేము ప్రశ్నిస్తే చిరాకుతో మాట్లాడుతూ నన్ను డిస్టర్బ్ చేయొద్దండి వర్క్ లో ఉన్న వెళ్లిపోండి ఏదైనా ఉంటే కలెక్టర్ కి ఫిర్యాదు చేయండి అంటూ తహసీల్దార్ మాట్లాడడం జరిగిందని బాధితులు తెలపడం జరుగుతుంది.ఇట్టి విషయాన్ని కలెక్టర్ కూడా అధికారుల మీద చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని మాట్లాడడం జరిగింది.

# సెట్విన్ సంస్థ అభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుంది

### రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

జహీరాబాద్, అక్టోబర్ 28( ప్రజా జ్యోతి న్యూస్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ సెట్విన్ సంస్థను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ సెట్విన్ ప్రధాన కార్యాలయాన్ని మంత్రి సందర్శించారు.ఈ సందర్భంగా అధునాతన వసతులతో రూపొందించిన సంస్థ చైర్మన్ కార్యాలయాన్ని చైర్మన్ ఎన్. గిరిధర్ రెడ్డి తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు, వాటి పురోగతి ఇతర అంశాలను చైర్మన్ ఎన్.గిరిధర్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ కె.వేణు గోపాల్ రావు కలిసి సమీక్షించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... సంస్థ నిర్వహిస్తున్న శిక్షణ, ట్రాన్స్ పోర్ట్, ట్రేడింగ్ ద్వారా ఆదాయాన్ని సమకూర్చే విధంగా తన వంతు సహకారం తప్ప ఉంటుందని అన్నారు. నిరుద్యోగ యువతి యువకుల కోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వరంగ సంస్థను బలోపేతం చేయ డానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. జంట నగరాల్లోని నిరుద్యోగులకు శిక్షణ అందించి ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో 1978 సంవత్సరం లో అప్పటి ముఖ్యమంత్రి మర్రి చెన్నా రెడ్డి ఒక మంచి ఆశయంతో సెట్విన్ సంస్థను స్థాపించడం జరిగిందని అన్నారు.ఎంతో గొప్ప ఆశయంతో ఏర్పాటు చేసిన ఈ సంస్థ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనకు కృషి చేయడం అభినందనీయమని అన్నారు.

ముఖ్యంగా జంట నగరాలతో పాటు సెట్విన్ మినీ బస్సు సర్వీసులను రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు కూడా విస్తరించే కార్యక్రమానికి తన శాఖపరంగా అన్ని విధాలుగా సహకారం ఉంటుందని అన్నారు. ఎలక్ట్రిక్ ఈ ఆటో సేవలను సెట్విన్ ద్వారా అందించడంతో పాటు మహిళకు ఉపాధి అవకాశాలను కల్పనకు సహకరిస్తానని అన్నారు. సెట్విన్ చైర్మన్ ఎన్.గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ సెట్విన్ కేవలం జంట నగరాలకే పరిమితం కాకుండా తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు విస్తరింపచేసే సందర్భంలో త్వర లోనే జహీరాబాద్, జెడ్చెర్ల, హుస్నాబాద్, నల్గొండ, మహబూబ్ నగర్ ప్రాంతాలలో సెట్విన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించ బోతున్నాం. రాబోయే రెండు సంవత్సరా లలో 50 శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసే లక్ష్యంగా ముందుకు సాగుతామని,ప్రతి ఏటా కనీసం 25 వేల మంది నిరుద్యోగ యువతీ యువకులకు శిక్షణ అందించి వారికి ఉపాధి అవకాశాలను కల్పించాలనే లక్ష్యంతో మేము పని చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో సెట్విన్ అకౌంట్స్ ఆఫీసర్ సురేష్ బాబు, మేనేజర్ అబ్దుల్ మొయిజ్, సెట్విన్ సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుమలలో అధికారులపై స్వామీజీ సీరియస్..

టీటీడీ అధికారులపై శ్రీకాకుళం జిల్లా కృష్ణాపురం గ్రామంలోని ఆనందాశ్రమ పీఠాధిపతులు శ్రీనివాసానంద సరస్వతి స్వామిజీ తీవ్రంగా మండిపడ్డారు. టీటీఈ అదనపు ఈవో వెంకయ్య చౌదరిలాంటి అవగాహన లేని వారి వల్ల ధర్మం గాడి తప్పుతుందని విమర్శించారు. తిరుపతిలోని అర్బన్ హార్ట్‌లో జరిగిన జాతీయ సాధు సమ్మేళనం సదస్సుకు హాజరైన 300 మంది స్వామీజీలు, తదితరులకు తిరుమల స్వామివారి దర్శనం కల్పిస్తానని టీటీడీ ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి ముందు హామీ ఇచ్చారని తెలిపారు. కానీ దర్శనానికి వెళ్లినప్పుడు మాత్రం ఇచ్చిన మాట తప్పి స్వామీజీలను ఘోరంగా అవమానించారని మండిపడ్డారు.

హిందూ సనాతన ధర్మాన్ని ఆచరిస్తామని మాట ఇచ్చి అది నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని శ్రీనివాసానంద సరస్వతి స్వామిజీ ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వంలోనే స్వామీజీలకు గౌరవం ఇచ్చి వీఐపీలకు మించి స్వామివారి దర్శనం చేయించే వారని కొనియాడారు. కాగా, శ్రీనివాసానంద సరస్వతి స్వామిజీ చేసిన ఆరోపణలు సరికాదంటూ టీటీడీ ఖండించింది. ఈ మేరకు వివరణ ఇస్తూ ఒక ప్రకటన విడుదల చేసింది.



## గ్రంధాలయ భవనం నిర్మాణానికి భూమి పూజ, రైతులకు సబ్సిడీ స్ప్రిన్క్లర్ల పంపిణీ

### -కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి

**బొంరాస్ పేట్ అక్టోబర్ 28 ప్రజా జ్యోతి:** బొంరాస్ పేట్ మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ బొంరాస్ పేట్ పాఠశాలలో ప్రాంగణంలో సోమవారం రోజు నియోజకవర్గ పర్యటనలో ఉన్న తిరుపతిరెడ్డి, గ్రంధాలయ భవన నిర్మాణం కోసం భూమి పూజ నిర్వహించారు. తదనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వేదిక లో పాల్గొని రైతులకు సబ్సిడీ నీటి సేద్యపు బిందువు ( స్ప్రిన్కర్లు) లబ్ధిదారులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడ స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ జయ కృష్ణ, జిల్లా గ్రంధాల చైర్మన్ రాజేష్ రెడ్డి, మండల అధ్యక్షులు నర్సింలు గౌడ్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఒక డి ఏ ప్రకటన నిర్ణయాన్ని పునః సమీక్షించుకోవాలి

### - టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు గౌరారం గోపాల్, నరేందర్ గౌడ్ డిమాండ్



**బొంరాస్ పేట్ అక్టోబర్ 28 ప్రజా జ్యోతి:** టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గౌరారం గోపాల్, మహేందర్ గౌడ్ వారు ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఐదు వాయిదాల కరువు భత్యం (డిఎ) పెండింగ్ లో ఉండగా ప్రస్తుతం ఒక్క వాయిదాని మాత్రమే విడుదల చేయడం విచారకరం. ఎన్నికల సందర్భంగా అధికారంలోకి వచ్చిన పదిహేను రోజుల్లో బకాయి పడిన మూడు వాయిదాల డిఎ విడుదల చేస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్నారు. వినిమయ ధరల సూచికి అనుగుణంగా ప్రతి ఆరు నెలలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరువు భత్యం ప్రకటించబడుతుంది. గత కొన్నేళ్ళుగా రాష్ట్రంలో ఈ ఆనవాయితీని పాటించటం లేదు. ఇవ్వాల్సిన సమయంలో ఇవ్వకుండా పండుగలప్పుడు కానుకలుగా ఇస్తున్నట్లు ప్రకటించటం విడ్డూరంగా ఉంది. ఉద్యోగుల జెఎసితో సిఎం జరిపిన చర్చల అనంతరం కనీసం రెండు వాయిదాల డిఎ అయినా ఇప్పుడు ఇస్తారని ఉద్యోగులు భావించారు. మంత్రివర్గం నిర్ణయం కోసం ఆశగా ఎదురు చూశారు. కానీ ఒక్క వాయిదా డిఎ మాత్రమే విడుదల చేయటంతో ఉద్యోగులు జీర్ణించుకోలేకపోతున్నారు. ప్రభుత్వం పెట్టే ఖర్చులన్నీ పెడుతూనే ఉద్యోగులకు న్యాయంగా ఇవ్వాల్సిన డిఎలకే ఆర్థిక పరిస్థితి ఆటంకమౌతుందా అని ప్రశ్నిస్తున్నారు. పెండింగ్ లో ఉన్న జిపిఎఫ్, సరెండర్ బిల్లులన్నీ వెంటనే చెల్లించాలి జీవో 317 సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునః సమీక్షించుకోవాలని,ఇతర సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు మంత్రి వర్గ ఉప సంఘాన్ని నియమించి సమస్యలన్నీ కాలయాపన లేకుండా పరిష్కరించాలని కోరారు

# పరిగి లో "అప్నా" ఏడిఎంఎస్ ఈ బైక్ షోరూమ్..






### -ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

**పరిగి, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి):** పరిగిలో ఏడిఎంఎస్ ఎలక్ట్రిక్ ఈ- బైక్ షోరూం ను సోమవారం పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అప్నా ఈ- బైక్ వ్యాపార భాగస్వాములైన అస్గర్ హుసైన్, వి. ప్రకాష్, నరహరి, అన్వర్ హుసైన్ లకు శుభకాంక్షలు తెలుపుతూ పరిగి పట్టణము లో ఎలక్ట్రిక్ ఈ- బైక్ షోరూమ్ రావడం చాల మంచి విషయమని, నేడు చాలా వరకు ఎలక్ట్రిక్ వాహనాలను అందరు ఇష్టపడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి కి అప్నా ఈ- బైక్ యజమానులు శాలువా కప్పి, పూల మాలతో సన్మానించించారు. అదేవిధంగా అప్నా ఏడిఎంఎస్ షోరూమ్ యజమానులు మాట్లాడుతూ ఏడిఎంఎస్ ఈ బైక్ పల్లెలు, పట్టణములో తిరగడానికి, వేగవంతమైన చురుకైనవి అని, సౌకర్యవంతంగా, తక్కువ ఖర్చుతో, శబ్ద కాలుష్యం లేకుండా చేస్తాయని అన్నారు. ఎలక్ట్రిక్ స్కూటర్ల వినియోగంలో వేగవంతమైన వృద్ధితో వ్యక్తిగత రవాణా సౌకర్యవంతంగా వుంటాయని, ఎలక్ట్రిక్ స్కూటర్లు వినియోగదారులకు మొత్తం పర్యావరణానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, పిఏసిఎస్ చైర్మన్ శ్యామ్ సుందర్ రెడ్డి, దోమ జడ్పీటీసీ నాగి రెడ్డి, పరిగి మాజీ ఏఎంసి చైర్మన్ సురేందర్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ పరిగి పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు మీర్ తాహేర్ అలి, నాగేశ్వర్, టి. వెంకటేష్, రవికుమార్, గడిసింగాపూర్ మాజీ సర్పంచ్ అశోక్ వర్ధన్ రెడ్డి , పిఏసిఎస్ డైరెక్టర్ హన్మంతు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బూత్ స్థాయిలో ఓటర్ జాబితా ప్రదర్శించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 28( ప్రజా జ్యోతి):** అక్టోబర్ 29న (మంగళవారం) బూత్ స్థాయిల్లో ఓటరు ముసాయిదా జాబితాలను ప్రదర్శించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. వికారాబాద్ జిల్లాలోని వికారాబాద్, పరిగి, తాండూర్, కొడంగల్ నియోజకవర్గంలోని 1133 పోలింగ్ కేంద్రాల్లో ఓటరు ముసాయిదా జాబితాలను ప్రదర్శింపచేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు. వికారాబాద్ జిల్లాలోని అన్ని మండలాలతో పాటు నారాయణపేట 4 మండలాలు, మహబూబ్ నగర్ (2) మండలాలు గండీడ్, మామదాబాద్ లలోని బూత్ స్థాయి అధికారులు మంగళవారం ఓటర్ ముసాయిదా జాబితాలను కార్యాలయ నోటీస్ బోర్డులలో ప్రదర్శింపచేయాలని ఆయన తెలిపారు. జిల్లాలోని ప్రజలందరికీ జాబితాలు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేసినట్లయితే జాబితాలో తమ పేర్లు నమోదు కాని ఎడల 18 సంవత్సరాలు నిండిన యువత జనవరి 1, 2025 నాటికి ఓటరుగా నమోదు చేసుకునేందుకు వీలుగా ఉంటుందని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## పోలీస్ అమరవీరుల దినోత్సవం ఓపెన్ హౌస్ కార్యక్రమం

**బొంరాస్ పేట్ అక్టోబర్ 28 ప్రజాజ్యోతి:** బొమ్రాస్పెట్ పోలీస్ స్టేషన్ నందు సోమవారం రోజు పోలీసు అమరవీరుల దినోత్సవ సందర్భంగా బొంరాస్ పేట్ పోలీస్ శాఖ వారు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల- బొంరాస్ పేట్ విద్యార్థులు పాల్గొనడం జరిగింది. వారికి వివిధ చట్టాల మీద , వివిధ రికార్డ్స్ , ఎఫ్ ఐ ఆర్ మరియు ఆయుధాల మీద అవగాహన కల్పించడం జరిగింది.అదే విధంగా వ్యాస రచన పోటీలు కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అబ్దుల్ రాహుఫ్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వికారాబాద్ నియోజకవర్గాన్ని భారీ ఎత్తున అభివృద్ధి చేస్తా

### - రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్
### - రూ.1.14 కోట్లతో దుకాణాల సముదాయానికి భూమి పూజ

**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 28(ప్రజా జ్యోతి):** వికారాబాద్ పట్టణంలోని కూరగాయల మార్కెట్ లో రూ. 1.14 కోట్లతో నూతనంగా నిర్మించే 24 దుకాణాల సముదాయానికి రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ సోమవారం భూమి పూజ చేశారు. వికారాబాద్ మార్కెట్ కమిటీ ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఇక్కడే ఖర్చు చేసుకోవచ్చని, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి అనుమతులు ఇచ్చారని , అవసరమైన పనులు చేసుకోవాలని సూచించారు. మార్కెట్ లో అవసరమైన ఇతర వసతులకు కూడా నిధులు మంజూరు చేయిస్తానని అన్నారు. వచ్చే అయిదేళ్లలో వికారాబాద్ నియోజకవర్గాన్ని భారీ ఎత్తున అభివృద్ధి చేస్తానన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ యార్డులో పనిచేస్తున్న కార్మికులకు యూనిఫాం దుస్తులను పంపిణీ చేశారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేస్తారు, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేర్చే వరకు విశ్రమించరు అన్నారు. వుడా ఏర్పాటుతో జిల్లాలో పెద్ద ఎత్తున అభివృద్ధి జరగబోతుం దన్నారు.పట్టణాలు, గ్రామాలలో సమగ్ర అభివృద్ధి జరుగుతుందని అన్నారు.



# అసాంఘిక కార్యక్రమాలపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు





**– అక్రమ రవాణా జరిగితే టాస్క్ ఫోర్స్ పోలీసులకు ఫోన్ చేయాలి**

**– జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి**

**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 28(ప్రజా జ్యోతి):** జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణా పైన టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి అక్రమ రవాణా చేస్తున్న పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకోవడం తో పాటు పేకాట ఆడుతున్న వ్యక్తులను అరెస్ట్ చేశారు. జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఆదేశాలమేరకు జిల్లాలోని అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపైన టాస్క్ ఫోర్స్ పోలీసులు ముమ్మరంగా దాడులు నిర్వహిస్తున్నారు. వికారాబాద్ టౌన్ పిఎస్ పరిధిలోని మద్గుల చిట్టెంపల్లి గ్రామ శివారులో పేకాట ఆడే వారిని అదుపులోకి తీసుకోని 06 మంది సభ్యులను పట్టుకొని పేకాట లో గల 21,570 రూపాయలు డబ్బులు, 4 మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకొని వికారాబాద్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చెయడం జరిగింది. వికారాబాద్ పిఎస్ పరిధిలోని సూర్యప్రకాష్ కాలనీలో ఆటో ట్రాలీలలో అక్రమంగా పిడిఎస్ బియ్యాన్ని రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను జిల్లా టాస్క్‌ఫోర్స్ బృందం పట్టుకొని వారి నుండి మొత్తం 7.8 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం స్వాధీనం చేసుకొని 2 ఆటోలను సీజ్ చేసి వికారాబాద్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేశారు. అదేవిధంగా జిల్లా టాస్క్‌ఫోర్స్ బృందం యాలాల్ పిఎస్ పరిమితులలోని మార్కండేయ కాలనీలో పేకాట ఆడుతున్న వారిపైన దాడి చేసి పేకాట ఆడుతున్న 07 సభ్యులను పట్టుకున్నారు. పేకాట ఆడుతున్న వారదగ్గర 16,120 రూపాయలు,మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకొని యాలాల్ పీఎస్‌లో కేసు నమోదు చేయడం జరిగింది. జిల్లాలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరిగిన, ఇసుక, పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా లపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అక్రమ రవాణాలు, అసాంఘిక కార్యకలాపాల గురించి టాస్క్ ఫోర్స్ అధికారులకు సంప్రదించడానికి జిల్లా టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు ని సెల్ నెంబర్ 8712670022 ద్వారా సంప్రదించాలని జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ప్రజలకు సూచించారు.

## పెండింగ్ డిఏ పిఆర్సి ఇవ్వాలని ఎమ్మార్వో ఈ వినతి పత్రం సమర్పిస్తున్న ఉద్యోగస్తులు



**నారాయణఖేడ్, అక్టోబర్ 28 ప్రజా జ్యోతి:** ఉద్యోగ,ఉపాధ్యాయులకు పెండింగ్ DA లు PRC,ఈ కుబేర్ లో ఉన్న పెండింగ్ బిల్లు లు అన్ని వెంటనే విడుదల చేయాలనీ 4 దశల ఉద్యమ కార్యాచరణ లో భాగంగా నారాయణ ఖేడ్ మండల తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ భాస్కర్ కి వినతి పత్రం అందజేసిన తపస్ బృందం సభ్యులు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు, మల్లికార్జున్, వినయ్ కుమార్, చంద్ర శేఖర్, చంద్రకాంత్,గంగారామ్, రాజయ్య, రవీందర్, జగదీశ్వర్, రతన్ సింగ్,దశరథం,ప్రతాప్,పాల్గొన్నారు.

## రికార్డుల పరిశీలన..సూచనలు



**పాపన్నపేట,అక్టోబర్ 28(ప్రజాజ్యోతి):** పాపన్నపేట ఠాణా ను మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ సోమవారం సందర్శించారు.ప్రాంగణంలో మొక్కలు నాటారు.అనంతరం రికార్డులు పరిశీలించారు.పెండింగ్ కేసులు,రోడ్డు ప్రమాదాలు,పరిశోధన కేసుల పురోగతి తదితర శాఖ పరమైన అంశాలపై సిబ్బందితో చర్చించి తగు సూచనలు చేశారు.ఈసందర్బంగా ఆయన మాట్లాడారు.జిల్లా లోని పలు ఠాణాల నుండి సిబ్బందిని ఆదివారం ఏడుపాయలలో నియమిస్తామన్నారు.గజ ఈతగాళ్లు,హెచ్చరిక బోర్డులు,అధికారుల సమన్వయంతో వనదుర్గా క్షేత్రంలో ప్రమాదాలు జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు.ఇందులో భాగంగా మెదక్ రూరల్ సిఐ రాజశేఖర్,స్థానిక ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ సిబ్బంది ఉన్నారు.



## అక్షరాస్యతతో మూఢనమ్మకాల నిర్మూలన

**ఎస్సై మహమ్మద్ గౌస్**

**సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు నరేష్,**

**కొల్చారం (ప్రజాజ్యోతి ):** అక్షరాస్యతతో మూఢనమ్మకాల నిర్మూలన సాధ్యమని ఎస్సై మహమ్మద్ గౌస్ , సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం కొల్చారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలికల గురుకుల పాఠశాల మరియు కస్తూర్బా బాలికల విద్యాలయం నందు మహిళల రక్షణ-సైన్సు- మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎస్సై గౌస్ ,ఉప్పులేటి నరేష్ హాజరై మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని. దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఉప్పులేటి నరేష్ మాంత్రికులు భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ తారా సింగ్ , ప్రిన్సిపల్స్ పోలీస్ సిబ్బంది అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## విధులు బాధ్యతాయుతంగా నిర్వహించాలి

**నూతన ఉపాధ్యాయులకు ఆర్డర్ కాపీలు అందజేసిన మండల విద్యాధికారి సుధాకర్ రెడ్డి**






**బషీరాబాద్ అక్టోబర్ 28 ప్రజాజ్యోతి** ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది, బాధ్యతా యుతంగా విధులు నిర్వహించాలని బషీరాబాద్ మండల్ ఎంఈఓ సుధాకర్ రెడ్డి అన్నారు బషీరాబాద్ మండలానికినూతనంగా 28 మంది ఎస్ జి టి ఉపాధ్యాయులు, 12 మంది స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులకు ఈనెల 10 తేదీన జారీ చేయబడిన డీఈఓ మేడం ఆర్డర్ కాపీలు ఎంఈఓ సుధాకర్ రెడ్డి సోమవారం రోజు మండల విద్యా వనరుల కేంద్రం నందు అట్టి ఆర్డర్ కాపీలను నూతన ఉపాధ్యాయులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఆర్ టియు గౌరవ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులువిజయ్ కుమార్, ఉపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది దత్తాత్రేయ, రాహుల్ ప్రసాద్, కమల్ ప్రసాద్, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం



**తాండూర్ అక్టోబర్ 28 ప్రజా జ్యోతి:-** తాండూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన మంతట్టి సత్యామ్మ కూతురు సుజాత అనే మహిళా అనారోగ్యంతో మృతిచెందారు. ఆర్సి గౌడ్ యువసేన సభ్యుల ద్వారా విషయం తెలుసుకున్న బీ.ఆర్.ఎస్ పార్టీ తాండూర్ మండల బీ.సి సెల్ అధ్యక్షుడు ఆర్.సి గౌడ్ గ్రామానికి చేరుకొని మృతురాలి కుటుంబ సభ్యులని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మృతురాలు సుజాత అంత్యక్రియల కోసం కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయంగా రూ 5వేల రూపాయలు అందించారు. ఇట్టి కార్యక్రమంలో మల్కాపూర్ గ్రామస్తులు యువ నాయకులు ఆర్ సీ గౌడ్ యువసేన సభ్యులు, కుటుంబ సభ్యులు ఉన్నారు.

## మాల మహానాడు ఆత్మగౌరవ సభకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు

**వికారాబాద్ జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు బి.వెంకటేష్**



**చౌడపూర్ మండల్ (ప్రజా జ్యోతి) అక్టోబర్ 28 :** వికారాబాద్ జిల్లా మాలమహానాడు జిల్లా అధ్యక్షులు బి.వెంకటేష్ ఆదివారం రోజు మాల మహానాడు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నాగర్ కర్నూల్ లో జరిగిన మాలల ఆత్మ గౌరవ భారీ బహిరంగ సభను విజయవంతం చేసినందుకు వికారాబాద్ జిల్లా కొడంగల్ తాండూర్ వికారాబాద్ పరిగి నియోజకవర్గల పరిధిలో ఉన్న ఉద్యోగస్తులు అన్నీ రాజకీయ పార్టీల నాయకులు మహిళలు అన్నీ మండలాల నుంచి మరియు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో జనాలు వచ్చి సభను విజయవంతం చేసినందుకు మరి గత నెల రోజుల నుంచి మాలల సభ సక్సెస్ కావడానికి అన్నీ రకాలుగా ప్రతి విషయాన్నీ ప్రజలకు పత్రిక ఏలెక్ట్రానిక్ ప్రింట్ మీడియా ద్వారా ప్రజలకు తెలియజేసినందుకు విలేకరులకు నా మనస్ఫూర్తిగా వికారాబాద్ జిల్లా మాలమహానాడు తరుపున ప్రత్యక్యమైన కృతజ్ఞతలు తెలియజేస్తూ బి.వెంకటేష్ మాలమహానాడు వికారాబాద్ జిల్లా అధ్యక్షులు



# గతంలో ధర్నాలు..నేడు బోనస్

పాపన్నపేట,అక్టోబర్ 28(ప్రజాజ్యోతి):
ధర్నాలు నిర్వహిస్తేనే ధాన్యం కొనుగోలు జరిగేవని గత ప్రభుత్వాన్ని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావువిమర్శించారు.సోమవారం మండల పరిధి లోని ఎల్లాపూర్,పొడిచన్ పల్లి తండా,గాంధారి పల్లి,లక్ష్మీ నగర్,కొడుపాక,శేరిపల్లి, గ్రామాలలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.వరి పంటల కోతలు పూర్తి కాకముందే రాష్ట్ర ప్రభుత్వం ముందుగానే కొనుగోలు కేంద్రాలని ప్రారంభించిందన్నారు.సన్న రకం వడ్లకు రూ.500 బోనస్ వస్తాయని అన్నారు.ఏడుపాయల వనదుర్గమ్మ క్షేత్రాన్ని,పాపన్నపేటను అభివృద్ధి చేస్తానని అన్నారు.ఇందులో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్,మండల వ్యవసాయ అధికారి నాగమాధురి,విస్తరణ అధికారులు అభిలాష్,జనార్దన్,కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి శ్రీకాంత్ అప్ప,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,పార్టీ మండల అధ్యకుడు గోవింద్ నాయక్,నాయకులు ఆకుల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు బదిలీ



మెదక్ (ప్రజాజ్యోతి ) మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు బదిలీ అయ్యారు. నూతన అదనపు కలెక్టర్ గా నగేష్ ను నియమిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ను వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ గా బదిలీ చేయగా అదే స్థానంలో అదనపు కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న నగేష్ ను మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ గా నియమించింది. రాష్ట్రంలో భారీ సంఖ్యలో ప్రభుత్వం బదిలీలు చేపట్టడంతో మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ బదిలీ అయ్యారు. బదిలీ పై వస్తున్న నగేష్ గతంలో మెదక్ జిల్లా ఆర్డీవో గా విధులు నిర్వహించారు. జిల్లాల పునర్విభజన లో కొత్త జిల్లాల్లో ఇంచార్జి డి ఆర్ వో గా సైతం బాధ్యతలు నిర్వహించారు. స్థానికంగా గుర్తింపు ఉన్న నగేష్ కు రెవెన్యూ విభాగంలో అదనపు కలెక్టర్ గా బదిలీ పై వస్తున్నారు.

## సోషియో ఎకనామిక్ కుటుంబ సర్వే విజయవంతం చేయాలి

## ఎమ్మార్వో సరిత

నంగునూరు ప్రజాజ్యోతి :
నంగునూరు తహశీల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశానుసారం తహశీల్దార్ జి.సరిత ఆధ్వర్యంలో డోర్ టూ డోర్ సోషియో ఎకనామి సర్వే పై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడివో లక్ష్మప్ప సిబ్బంది, డిఎల్ పిఓ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ నంగునూరు మండల వ్యాప్తంగా 14278 కుటుంబాలు ఉన్నాయని వెల్లడించారు. ప్రతి గ్రామంలో నూటయాభై కుటుంబాలకు ఒక ఎనిమరేటర్, పది టీం లకు ఒక సూపర్ వైజర్ గా నియమించడం జరిగిందన్నారు. ఈ టీం గ్రామంలోకి వెళ్లి సోశియో ఎకనమిక్ కుటుంబ సర్వే చేయాలన్నారు. ఈ కార్యక్రమం నవంబర్ 15వ తేదీ లోపు పూర్తి చేయాలని ఆదేశించారు.

# తడిసిన ధాన్యంతో పాటు చివరి గింజ వరకు కొనుగోలు చేయాలి





?నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి
కౌడిపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్28
ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాలకు 500 బోనస్ ఇస్తామని ప్రకటించి నేడు అధికారంలోకి వచ్చాక వరి ధాన్యంలో రకాలు వేరుచేసి ధాన్యాన్ని కొలతలు చేసి బోనస్ ఇస్తామనడం సరికాదని వరి మొక్కజొన్నలకు మద్దతు ధరతో పాటు బోనస్ తప్పకుండా ఇవ్వాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు మండల పరిధిలోని మహమ్మద్ నగర్ సొసైటీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని తునికి, ముట్రాజ్ పల్లి వెంకటాపూర్ ఆర్, రైలాపూర్, కొత్తచెరువు తండా ,మర్రి చెట్టు తండా, మహమ్మద్ నగ ర్, కౌడిపల్లి ,వెల్మకన్నా ,దేవులపల్లి ,ధర్మసాగర్, పాంపల్లి, బూరుగడ్డ, కంచనపల్లి, షేరితాండ గ్రామాలలో సోమవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ముఖ్య అతిగా హాజరై ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు .ఈ సందర్భంగా సునీత రెడ్డి వెంకట్రావుపేట్ గేటు వద్ద మాట్లాడుతూ...... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలో భాగంగా వరి ధాన్యానికి మక్కజొన్నలకు బోనస్ ఎలాంటి షరతులు విధించకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలోనే దళారుల వారి నుండి రైతులను కాపాడేందుకు స్వయంగా ప్రభుత్వమే మద్దతు ధరను ప్రకటించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందని గుర్తు చేశారు తడిసిన ధాన్యం తో పాటు చివరి గింజ వరకు దాన్యం కొనుగోలు చేయాలని ఆమె అన్నారు. రాజకీయాలు కేవలం ఎన్నికల టైం లోనే చేయాలని తర్వాత అభివృద్ధిపైనే కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు
ఈ కార్యక్రమంలో మహమ్మద్ నగర్ సొసైటీ చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ చిలుముల చిన్నం రెడ్డి ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లోరి శ్రీనివాస్ రావు, మాజీ సిడిసి చైర్మన్ దుర్గారెడ్డి ,మాజీ ఎంపీపీ రాజు నాయక్ వైస్ ఎంపీపీ నవీన్ కుమార్ గుప్తా, మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, మాజీ సర్పంచులు అల్మాయిపేట ఎల్లం చంద్రశేఖర్ గుప్తా డిప్యూటీ, తాసిల్దార్ జహీర్, ఆర్ఐ శ్రీహరి, నాయకులు, , పోలా నవీన్ కుమార్, మైపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మనోహర్ రెడ్డి, బెస్త అనిల్ కుమార్ ఊరట్ల శివ, సందీప్ సొసైటీ డైరెక్టర్ మల్లేశం, రమేష్ గుప్తా, తునికి మాజీ ఉప సర్పంచ్ మాణిక్య రెడ్డి, రైలాపూర్ మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాసరెడ్డి, నాయకులు శ్రీనివాస్ గౌడ్ , సోషల్ మీడియా కోఆర్డినేటర్ సారా ప్రతాప్ గౌడ్ సొసైటీ సిబ్బంది వ్యవసాయ ఏ ఈ ఓ లు,రైతులు తదితరులు పాల్గొన్నారు



## అలంపూర్ ఆలయాలు దర్శించుకున్న కేంద్రమంత్రి సతీమణి

అలంపూర్ (ప్రజా జ్యోతి) అక్టోబర్ 28:
జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలో వెలసిన జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను సోమవారం కేంద్రమంత్రి కుమారస్వామి సతీమణి అనిత దర్శించుకున్నారు. ఆలయ ఆలయ ఈఓ పురేందర్ కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ బి నాగేశ్వర్ రెడ్డి, ఉప ప్రధాన అర్చకులు డి ఆనంద్ శర్మ, ధర్మకర్తలు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. అమ్మవారి స్వామి వారి ఆలయాల్లో నిర్వహించిన పూజ కార్యక్రమాలు పాల్గొన్నారు. వీరితోపాటు ధర్మకర్తలు జగదీశ్వర్ గౌడ్, జగన్మోహన్ నాయుడు, సరస్వతి, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## రుణాలు ఇప్పించాలని కలెక్టర్ ను కలిసిన రాంపూర్ రైతులు

### ఎన్వోసి ఎందుకు ఇవ్వలేదని డీసీవో పై కలెక్టర్ ఆగ్రహం





కొల్చారం (ప్రజాజ్యోతి ) రాంపూర్ ప్రాథమిక సహకార సంఘంలో రుణమాఫీ పొందిన 106 మంది రైతులకు తిరిగి రుణాలు ఇప్పించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు ను సోమవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ చేసిన లబ్ధిదారు లందరికీ తిరిగి వెంటనే రుణాలు అందించాలని డీసీవో కరుణ ను ఆదేశించారు. మాఫి జరిగిన 106 మంది రైతులకు వెంటనే సిఈఓ నుండి ఎన్ ఓ సి ఇప్పించాలని ఆమెకు సూచించారు.2021 నుండి 2024 వరకు ఎంసి మీటింగ్ సొసైటీ లో జరుగలేదని రైతులు, సొసైటీ డైరెక్టర్ లు కలెక్టర్ దృష్టికి తేగా డీసీఓ పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడే ఉన్న జిల్లా వ్యవసాయధికారి గోవిందును సమస్య ను పరిష్కరించాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్ , మాజీ సర్పంచ్ విట్టల్ రెడ్డి, జంగిటి పోచయ్య,కాశం శ్రీనివాస్, నాగరాజు,నెల్లి రాజు, శ్రీశైలం, సీఈఓ ఉశికే శివకుమార్, ఇంచార్జి శంకర్ నాయక్,తదితరులు ఉన్నారు.



## పశుగణనకు సహకారించాలి

### పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

మెదక్ (ప్రజాజ్యోతి )

పశుగణన కార్యక్రమం పై సమగ్ర సమాచారాన్ని అందించి పశుసంవర్ధక శాఖ అధికారులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.

21వ అఖిలభారత పశుగణన పోస్టర్ను జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సోమవారం సంబంధిత శాఖ అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఈనెల 25వ తేదీ నుండి ఫిబ్రవరి 28వ తేదీ వరకు భారతదేశ వ్యాప్తంగా నిర్వహించే అఖిల భారత పశుగణన కార్యక్రమం ద్వారా ఇంటింటికి వచ్చే ఎన్యుమరేటర్స్ కు సహకరించి పశుగణన సమగ్ర సమాచారాన్ని అందించాలన్నారు.రాబోయే కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా పశు అభివృద్ధికై చేపడుతున్న వివిధ పథకాల ద్వారా వ్యాధి నిరోధక టీకాలు, మందులు వంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించే సదుపాయం కల్పించబడుతుందన్నారు.పశుగణన సమాచారం సేకరణ కొరకు మెదక్ జిల్లాలో 21 డాక్టర్లు, ఉండగా, 81 మంది సూపర్వైజర్లు తోపాటు జిల్లా నోడల్ అధికారి ఈ పశుగణన సర్వేలో పాల్గొంటున్నందున పశు పెంపకం దారులు అధికారులకు సహకరించి సమగ్ర సమాచారం అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.పశు సంపద ఉత్పత్తి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం లక్ష్యంగా పశు దరణ కార్యక్రమాన్ని పశు సంరక్షణ శాఖ చర్యలు తీసుకుంటుందని తెలిపారు పాడి పశువులు గొర్రెలు మేకలు, కోళ్లు పక్షులు తదితర 16 జాతులు వివరాలు మరియు వాటి జాతి లింగం వయసు వివరాలు ఆరా తీసి వివరాలను ప్రత్యేక యాప్ లో భారత్ పశుదాన్ యందు నమోదు చేస్తారని చెప్పారు.పశువులు సంపదలతో పాటు రైతు పేరు ఇంటి నెంబర్ ఫోన్ నెంబర్ డిజిటల్లైజేషన్ ద్వారా పోర్టర్లో నమోదు చేస్తారని తెలిపారు. సర్వే చేపట్టిన ఇంటికి గుర్తుగా ఒక స్టిక్కర్ అతికించడం జరుగుతుంది అన్నారు .ఈ కార్యక్రమంలో అదరపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటయ్య , మండల పశువైద్యాధికారి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఏసీపీ మధు

నంగునూర్ ప్రజాజ్యోతి :

నంగునూరు మండలం లోని రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీల్లో భాగంగా ఏసీపి మధు విజిట్ చేసి ఫైల్స్ ను తనిఖీ చేయడం జరిగింది అనంతరం పోలీస్ సిబ్బందితో మాట్లాడుతూ విధుల్లో నిర్లక్ష్యం చేయకుండా అంకితభావంతో మానవత్వ దృక్పథంతో పనిచేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐ శీను, ఎస్ఐ ఎండి ఆసిఫ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




# విద్యా వైద్యం ప్రతి పేదవాడికి అందించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం







**పార్టీలతీతంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం**
**రేగోడు మండలానికి పార్టీలకతీతంగా 75% రుణమాఫీఅయ్యింది.**
**కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత లిఫ్ట్ ఇరిగేషన్ కు పూర్వవైభవం తెచ్చా**
**4000 ఎకరాలకు వ్యవసాయదారులకు మెట్ట ప్రాంతాలకు నీరు అందించాలి .**
**రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**

మెదక్ (ప్రజాజ్యోతి )

అర్హత ఉన్న ప్రతి పేదవాడికి ఇందిరమ్మ పేరు మీద ఇల్లు ఇవ్వాలని ఇందిరమ్మ ఇళ్లలో రాజకీయం చేయొద్దని పేదవాడికి ఇల్లు ఇవ్వడం అనేది కాంగ్రెస్ ప్రభుత్వ బాధ్యత అని పార్టీల కతీతంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం అని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ స్పష్టం చేశారు.సోమవారం నాడు మెదక్ జిల్లా రేగోడ్ మండలం టి లిగంపల్లి లో బోరంచ ఎత్తిపోతల పథకం పిల్డ్ గ్రావిటీ మెయిన్స్ భారీసభ లో పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఎంపీ సురేష్ షెట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి తో మంత్రి దామోదర్ రాజనర్సింహ రేగోడ్ మండలం టి లిగంపల్లి లో బోరంచ ఎత్తిపోతల పథకం పిల్డ్ గ్రావిటీ మెయిన్స్ భారీసభ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత బొరంచ ఎత్తిపోతల లిఫ్ట్ ఇరిగేషన్ కు పూర్వవైభవం వచ్చిందన్నారు.4000 ఎకరాలకు వ్యవసాయదారులకు మెట్ట ప్రాంతాలకు నీరు అందించాలని ఉద్దేశ్యంతో ఆనాడు 21 కోట్ల రూపాయలతో బొరంచ ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేసే శంకుస్థాపన చేశాం అని వివరించారు. మంజీరా నది అంటే ఇంటర్ స్టేట్ నది మన వాటా మనకు ఉంటది ఇతర రాష్ట్రాల వాటా వాళ్లకు ఉంటుందన్నారు.మంజీరా మహారాష్ట్ర, కర్ణాటక సంబంధించిందని

ఆ వాటాను మన ప్రాంతానికి మంజూరు చేయించి.. సంపూర్ణంగా వాడుకోవాలని ఆయకట్టు పెంచి లింగంపల్లి,మార్పల్లి , చౌదర్ పల్లి, రేగోడు, కొత్వాల్ పల్లి, వరకు నీళ్లు అందించాలన్నారు.ఏడు కోట్ల రూపాయలతో పైప్లైన్ ద్వారా నిల్లి అందించాలి అనే ఉద్దేశ్యంతో ఈరోజు శంకుస్థాపన చేయడం జరిగిందని చెప్పారు.6 కోట్ల రూపాయలతో మర్పల్లి బ్రిడ్జ్ మంజూరు అవుతుందని,విద్యా వైద్యం ప్రతి పేదవాడి అందించాలనే కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశం. అని వివరించారు.11 కోట్ల రూపాయలతో వట్టిపల్లి మార్కెట్ ను తీర్చి దిద్యామని చెప్పారు12 కోట్ల రూపాయలతో 30 పడకల ట్రామా సెంటర్ ను ఏర్పాటు చేయబోతున్నాం.. అని పేర్కొన్నారు.వట్ పల్లి అనేది ఆరు గ్రామాలకు గుండెకాయ అక్కడ హాస్పిటల్ అవసరం.. అని చెప్పారు.రహదారులు విస్తరిస్తున్నాయి ప్రమాదాలు జరుగుతున్నాయి 20 నిమిషాల్లో గాయపడ్డ వ్యక్తిని ఆసుపత్రికి చేరాలనేది ఈ ప్రభుత్వం యొక్క ఉద్దేశం. అన్నారు.జహీరాబాద్, సంగారెడ్డి మధ్యలో కంకలో, నిజాంపేట్ లో, జోగిపేట్ ట్రామ లో సెంటర్ను ఏర్పాటు చేశాం అని చెప్పారు.రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర చేసినప్పుడు ఈ ప్రాంతానికి 50,000 ఎకరాలకు నీరు అందియ్యాలన్నారు. .విమర్శలు నేను చాలా తక్కువ చేస్తా నేను నాకు తోచింది నేను చేయాలనుకున్నడి చేస్తా అని చెప్పారు.నేను 1990లో ఎమ్మెల్యే అయినప్పుడు వట్పల్లి లో ఒక్కరు కనబడలేక పోతుండే ఇప్పుడు వట్పల్లి మార్కెట్ వట్పల్లి ప్రాంతం ఈ ప్రాంతానికి గుండెకాయ లాంటిది అని అన్నారు.సింగూర్ బ్యాక్ వాటర్ టూరిజం పెంచాలి..పుల్కల్ బిపొల్లూరులో బ్రిడ్జి ఏర్పాటు చేసి కనెక్టివిటీ పెంచుతాం..75% రుణమాఫీ అయింది ఇంకా కావాల్సి ఉంటుంది..రేగోడు మండలనికి పార్టీలకతీతంగా 75% రుణమాఫీఅయ్యింది.అర్హత ఉన్న ప్రతి పేదవాడికి ఇందిరమ్మ పేరు మీదఇల్లు ఇవ్వాలని పేర్కొన్నారు..ఇందిరమ్మ ఇళ్లలో రాజకీయంచేయొద్దని సూచించారు. పేదవాడికి ఇల్లు ఇవ్వడం అనేటువంటిది కాంగ్రెస్ ప్రభుత్వ బాధ్యత అన్నారు..పార్టీలతీతంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం అన్నారు....ఒక విద్యాసంస్థను టెక్నికల్ కళాశాలను అందించాలని.. అని అన్నారు.కుల గణన ద్వారా ఆ కులానికి చెందిన సంఖ్య ఎంత ఉంది అనేది తెలుస్తుంది దాని ద్వారా సామాజికంగా, ఆర్థికంగా వారి స్థితిగతులు తెలుస్తాయి.ఈ డేటా ఆధారంగానే విద్య, ఉద్యోగ ,సంక్షేమం, అభివృద్ధి ఇందిరమ్మ ఇళ్లు తదితర కార్యక్రమాలు జనాభా తమాషా ప్రకారం అందించవచ్చు అని కులగణను ముఖ్యమంత్రి ప్రకటన చేశాడు.. అని అన్నారు.దళితులలో కూడా అసమానత ఉండకూడదని సుప్రీంకోర్టు తీర్పించింది..సుప్రీంకోర్టు తీర్పు కనుగుణంగా ముఖ్యమంత్రి స్టేట్మెంట్ ఇచ్చారు..జాబ్ క్యాలెండర్ను ఏర్పాటు చేసి పదివేల ఉపాధ్యాయ పోస్టులను డీఎస్సీ ద్వారా నింపారు. అని చెప్పారు.జాబ్ క్యాలెండర్ కు ప్రభుత్వం కట్టుబడి ఉంది సంక్షేమానికి అభివృద్ధికి కట్టుబడి ఉంది..ప్రతి కాంగ్రెస్ కార్యకర్త వర్గాలు భేదాలు లేకుండా కలిసికట్టుగా పదవిలో ఉండాలని ఆకాంక్ష నాకుంది.. అని అన్నారు.బి అర్ ఎస్ పార్టీ తొమ్మిదిన్నర సంవత్సరాలు ఏకపక్షంగా నియతృత్వంగా పరిపాలించింది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షానీకి కూడా స్వేచ్ఛ ఇచ్చాం అన్నారు..రాబోయే నాలుగు మాసాల్లో బోరాంచ లిఫ్ట్ ఇరిగేషన్ అనేది కంప్లీట్ చేస్తాం అన్నారు..ఎంపిసురేష్ షెట్కర్ మాట్లాడుతూ10 సంవత్సరాల నుండి బి అర్ ఎస్ ఈ ప్రాంతానికి ఒక చుక్క నీరు ఇచ్చింది లేదు అన్నారు.బై ఎలక్షన్ సమయంలోహరీష్ రావు వచ్చి మాటలు చెప్పి ఓట్లు దండుకున్నారు అన్నారు..ప్రజల ఆశీస్సులతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది అన్నారు.రేగోడు మండలం కాంగ్రెస్ పార్టీ కంచుకోట అనిఓడినప్పుడు కూడా ఈ మండలం మంచి మెజార్టీ ఇచ్చింది అన్నారు..ఈ సందర్భంగా నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డిలి మాట్లాడుతూ..బొరంచ ఎత్తి పోతల పథకంహరీష్ రావు ప్రారంభం చేసిందాన్ని మళ్లీ చేస్తున్నారని బి అర్ ఎస్ శ్రేణులు ఆరోపిస్తున్నారని అది వాస్తవం కాదని దివంగత రాజశేఖర్ రెడ్డి.. శంకుస్థాపన చేశారని చెప్పారు.సమయంలేక దాని ప్రారంభించుకోలేకపోయామని. దురదృష్టకరం అన్నారు. పది సంవత్సరాలు ఎకరాలు అధికారంలో ఉన్నారు ఒక ఎకరానికి సాగునీరు అందించలేదు.

కాంగ్రెస్ హయాంలో ఏర్పాటు చేసిన లిఫ్ట్ ఇరిగేషన్ పథకనికి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు ఒక ఎకరాకు సాగు నీరు అందించలేదు అన్నారు.

ఏడున్నర కోట్లతో కొత్త టెక్నాలజీతో గ్రావిటీ మెయిన్స్ తో రెగోడు సస్యశ్యామలం కాబోతుంది అన్నారు..గత బి అర్ ఎస్ ప్రభుత్వంబసవేశ్వర ,సంగమేశ్వర కాలేశ్వరం నుంచి నీళ్లు తీసుకొస్తామని చెప్పి ఒక ఎకరానికి కూడా నీళ్ల అందించలేదు అన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గం బై ఎలక్షన్ లో వచ్చినప్పుడు హరీష్ రావు వచ్చి అమలు ఖాని హామీలు ఇచ్చారని ఆరోపించారు.నారాయణఖేడ్ కు బంగారు పూత పూస్తామని చెప్పి సిద్దిపేటను అభివృద్ధి చేశారన్నారు. నారాయణఖేడ్ ఒక కన్ను ,సిద్దిపేట ఒక కన్ను చెప్పి హరీష్ రావు నారాయణఖేడ్ నియోజకవర్గం ను నిండా ముంచారన్నారు..

19 టీఎంసీల సింగూరు నీళ్లను మిడు మానేరుకు తరలించి సింగూర్ ను కాలి చేశారన్నారు.మా సింగూరు జలాలు మాకు కావాలని సంగారెడ్డిలో ధర్నా నిరాహార దీక్ష చేశామని గుర్తు చేశారు.నారాయణఖేడ్ నియోజకవర్గానికి బడ్జెట్ లో ఒక్క రూపాయికుడ కేటాయించలేదు అన్నారు

కుడి కన్నును ఆందోల్ మీద పెట్టీ ఎడమ కన్ను నారాయణఖేడ్ నియోజకవర్గం మీద పెట్టి అభివృద్ధి చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ కోరారు.

# సమాజంలో ఉపాధ్యాయ పాత్ర మరువలేనిది

**ఉపాధ్యాయులు మనమంతా సమాజానికి ఆదర్శం**
**బదిలీ అయిన ఉపాధ్యాయులను సన్మానించిన**
**విద్యాధికారి గజ్జల కనకరాజు**
**-మండలవిద్యాధికారి గజ్జెల కనకరాజు.**





**రాయపోల్ అక్టోబర్ 28 ప్రజా జ్యోతి**
అంకిత భావంతో పనిచేస్తూ సమాజానికి ఆదర్శంగా నిలిచే వారే ఉపాధ్యాయులు అని దౌల్తాబాద్ మండల విద్యాశాఖ అధికారి గజ్జల కనకరాజు అన్నారు. సోమవారం గాజులపల్లి ప్రాథమిక పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి విద్యాశాఖ అధికారి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాజులపల్లి ప్రాథమిక పాఠశాల నుంచి బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులు ఎన్.రాజసింహ,సిహెచ్. అనిల్ కుమార్ రెడ్డి ఇద్దరు ఉపాధ్యాయులు సుమారు 13 సంవత్సరాలు గాజులపల్లి ప్రాథమిక పాఠశాలలో సేవలందించి ఇటీవల ప్రభుత్వం చేపట్టినటువంటి బదిలీలలో ఇతర మండలాలకు వెళ్లడం జరిగింది. ఇద్దరు ఉపాధ్యాయులు కూడా అంకితభావంతో పనిచేసి మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించారని కొనియాడారు. వారు అందించినటువంటి సేవ అమూల్యమైనది. గ్రామంలో అందించిన సేవలకు గాను తల్లిదండ్రులు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు అందరూ ఉపాధ్యాయులు ఘనమైన వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. మీరు అందించినటువంటి సేవ మా గ్రామం ఎన్నటికీ మర్చిపోదు. మీరు విద్యానందించిన వంటి విద్యార్థులు ఎంతోమంది ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. మీరు నేర్పినటువంటి క్రమశిక్షణతోటే విద్యార్థులు సక్రమమైన జీవితాన్ని అనుభవిస్తున్నారని తల్లిదండ్రులు తమ ఉపన్యాసాల ద్వారా ప్రసంగించడం జరిగింది. విద్యార్థులు తమ యొక్క అనుభవాలను వివరిస్తూ కన్నీటి పర్యంతమయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు త్యాగరాజు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు నవీన్ కుమార్ రెడ్డి, నర్సింలు, సిఆర్పి రాజు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**చిన్నకోడూర్ ,అక్టోబర్ 25 ( ప్రజా జ్యోతి):** రైతులు అందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం యాసంగి సీజన్ కు పెట్టుబడి సహాయం అందించాలని. గంగాపూర్ సొసైటీ చైర్మన్ కనకరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని తెలిపారు. మండల పరిధిలోని ఓబులాపూర్,కస్తూరిపల్లి ,రామునిపట్ల పలు గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలుప్రారంభించారు. రైతులు అందరూ ప్రభుత్వం మార్కెట్ యార్డులోనే ధాన్యం విక్రయిచుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులందరికీ రుణమాఫీ చేయాలి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులందరికీ రుణమాఫీ చేయకుండా కాలయాపన చేస్తుందని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో రైతులందరికీ పెట్టుబడి సహాయం అందించినట్లు తెలిపారు .కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు .బతుకమ్మ పండుగకు ఆడపడుచులందరికీ చీరలు ఇవ్వకుండా చేసినట్లు మండిపడ్డారు. ఆరు గ్యారెంటీ పథకాలు ప్రజలకు అందించాలి ప్రజలు విషయాలు గమనిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ,గోవింద, గిరి ,స్వామి యాదవ్ ,వైకుంఠం ఐలయ్య ,శ్రీనివాస్ ,గంగాపూర్ సొసైటీ సీఈవో నాగరాజు ,బ్యాంక్ సిబ్బంది పరశురాములు , శ్రీకాంత్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.





## మహిళలు స్వయం శక్తితో ఎదగాలి

**-ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి**

**నాగర్ కర్నూల్ప్రజాజ్యోతి-అక్టోబర్ 28:**
మహిళలు స్వయం శక్తితో ఎదగాలని నాగర్కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు.సోమవారం నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత జిల్లా కలెక్టర్ సముదాయంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా సాధికారత కోసం పనిచేస్తుందని, మహిళలకు రక్షణగా నిలిచేందుకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రభుత్వం మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించడంతో పాటు 500 రూపాయలకు సిలిండర్ పథకాన్ని అమలు చేస్తుందని రాబోయే రోజులలో మరికొన్ని పథకాలను మహిళలకు అందజేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. అదేవిధంగా త్వరలోనే పావుల వడ్డీకే రుణాలు అందించే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు,మహిళా సంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## కాట్రేవుపల్లి పాఠశాలకు ఉచితంగా ప్రొజెక్టర్ పంపిణీ



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి):** రాయికోడ్ వాస్తవ్యులు ఉప్పరి రంజిత్ సాగర్ తమ తండ్రి ఉప్పరి వేణుగోపాల్ జ్ఞాపకార్థంగా నారాయణపేట జిల్లా మక్తల్ మండలం కాట్రేవ్ పల్లి లోని పాఠశాలకు ప్రొజెక్టర్ ను ఇవ్వడం జరిగింది. విద్యార్థులకు క్విజ్ మరియు ఆటలు నిర్వహించి వాళ్లకు బహుమతులు కూడా ఇవ్వడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి వారికి విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల తరఫున ధన్యవాదాలు చెబుతూ ఇలాంటి కార్యక్రమాలు మీరు ఇంకా ఎన్నో చేయాలని వారిని కోరడం జరిగింది. ఈ సందర్భంగా రంజిత్ సాగర్ మాట్లాడుతూ మా నాన్నగారి జ్ఞాపకార్థంగా ప్రభుత్వ పాఠశాలకు నాకు తోచిన చిన్న చిన్న సహాయాలు చేస్తూ ఉంటాను అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివకుమార్, రమేష్ కుమార్ ప్రవర్ధన్ రెడ్డి, రాజేష్, శ్రీకాంత్, పూజిత తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తిలో బదిలీలు సహజం

**– మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి**





**రాయపోల్ అక్టోబర్ 28 ప్రజా జ్యోతి**
ఉపాధ్యాయ వృత్తిలో బదిలీలు సహజమని మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి అన్నారు. రాయపోల్ మండల పరిధిలోని కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తూ ఇటీవల జరిగిన బదిలీలో వివిధ పాఠశాలలకు ఉపాధ్యాయులు బాల్ రెడ్డి, రమాదేవి బదిలీ కాగా సోమవారం ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి పాఠశాల సిబ్బంది మరియు గ్రామస్తులు విద్యార్థులు శాలువాతో జ్ఞాపకాలు పూలదండలతో సత్కరించారు. ఈ సందర్భంగా మండల విద్యా శాఖ అధికారి ఏ. సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు బదిలీ సహజమని నారాయణ అన్నారు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు మాట్లాడుతూ బదిలీలు అనేవి సహజమని కానీ విద్యార్థి ఉపాధ్యాయుల బంధం శాశ్వతంగా కొనసాగుతుందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమని అన్నారు. అదేవిధంగా మనం ఉపాధ్యాయులకు జీవితాంతం రుణపడి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వంశీ కృష్ణ, మల్లికార్జున, స్రవంతి, మంజుల, శృతి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రాధా, మాజీ ఎస్ఎంసి చైర్మన్ మల్లేశం, మాజీ ఉపసర్పంచ్ మల్లేశం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు సరైన గిట్టుబాటు ధర కల్పిస్తాము






**:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి** అక్టోబర్ 28:ప్రత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు సరైన గిట్టుబాటు ధర కల్పిస్తామని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో వి. సి.హాల్లో ప్రతి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు అంశాలపై సీసీఐ అధికారుల, మార్కెటింగ్ అధికారులు జిన్నింగ్ మిల్ యాజమాన్యంతో చర్చించారు. జిల్లాలో 1,52,000 ఎకరాలలో ప్రత్తి సాగు అయిందని, ప్రస్తుతం వస్తున్న పత్తిని జిల్లాలోని 7మిల్లులలో ఆరు పని చేస్తున్నాయని వాటికి పత్తిని తరలించాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని మిల్లులు నడిచేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సిసిఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా %శ్రీ1, శ్రీ2 ,శ్రీ%3 పద్ధతి ఉన్నందున పత్తి కొనుగోలులను నిర్వహిస్తున్నట్లు సీఎండీకి లేఖ రాయాలన్నారు. మిల్లులకు ప్రత్తి తరలించేందుకు సీసీఐ వాహనాలు, ప్రైవేటు వాహనాలు సెపరేట్ ఉండాలన్నారు. ప్రతి మిల్లు దగ్గర వ్యవసాయ మార్కెటింగ్ అధికారులు మానిటరింగ్ నిర్వహించేలా అధికారిని నియమించాలన్నారు. ఈ సమావేశంలో ఎస్. పి. యోగేష్ గౌతమ్,సిసిఐ మేనేజర్ మహేశ్వర్ రెడ్డి, సిపిఓ,మార్కెట్ కార్యదర్శులు, జన్నింగ్ మిల్ యజమానులు, జిల్లా వ్యవసాయ అధికారి, జాన్ సుధాకర్ మార్కెటింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను పునఃప్రారంభించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మక్తల్ మండలం ఎర్నాగన్ పల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను పునఃప్రారంభించిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి విద్యాశాఖ అధికారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వం ఉచితంగా విద్యార్థులకు అందజేస్తున్న స్కూల్ యూనిఫామ్స్ ను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ ఎలా తీర్చిదిద్దాలి అనేది ఉపాధ్యాయుల మీదనే ఉంటుందని తెలియజేశారు. తల్లిదండ్రులు వారి పిల్లలను గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు పంపించి, వారికి మెరుగైన విద్య అందేలా చూడాలని తల్లిదండ్రులను కోరారు. ఈ అవకాశాన్ని అందరు పిల్లలు, తల్లిదండ్రులు తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా పాఠశాలకు ప్రహరీ గోడను ఏర్పాటు చేయిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి అనిల్ గౌడ్,



కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు చంద్రకళ, ప్రధానోపాధ్యాయులు వాకిటి రవీందర్, నర్సిరెడ్డి,గాయత్రి సురేష్,ఉపాధ్యాయులు తిరుపతి విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

**ప్రజావాణి కి 80 ఫిర్యాదులు,**

**నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్లు సీతారామారావు, దేవ సహాయం**

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**
ప్రజల సమస్యలు సకాలంలో పరిష్కరించడానికి ప్రజావాణి నిర్వహిస్తున్నామని అదనపు కలెక్టర్లు సీతారామారావు, దేవ సహాయం తెలిపారు.సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణికి జిల్లా వ్యాప్తంగా 80 దరఖాస్తులు అందాయని జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు, దేవ సహాయం తెలియజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు సీతారామారావు, దేవ సహాయం, మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. జిల్లాలో ప్రజావాణికి అధిక మొత్తంలో ధరణి సమస్యలపై ఫిర్యాదులు అందుతున్నాయని కావున అధికారులు త్వరితగతిన ధరణి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.







## రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి

**-ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి**

**నాగర్ కర్నూల్, ప్రజా జ్యోతి అక్టోబర్ 28 :**
ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు రైతులకు ప్రయోజనాలు కాపాడుతూ వారికి న్యాయం జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని నాగర్కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేశ్ రెడ్డి అన్నారు. సోమవారం తాడూరు మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన సంఘం భవనాన్ని ఆయన ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డిలు పాల్గొన్నారు.కార్యక్రమం లో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ జక్కులతో పాటు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు గీత కార్మిక వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న గీత కార్మికులకు రక్షణ కవచాలను అందించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం రాజకీయాలతోనే సంక్షేమ పథకాలకు లబ్ధిదారులకు ఎంపిక చేసేవారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను పంపిణీ చేయడం జరుగుతుంద న్నారు.నియోజకవర్గంలో విలువలతో కూడిన రాజకీయాలను చేస్తూ అభివృద్ధిలో పరుగు పెట్టించడం జరుగుతుందని అందులో భాగంగానే ప్రభుత్వం200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేయడం జరిగిందని, 500 రూపాయలకు సిలిండర్లు,సన్నవడ్లకు 500 బోనస్ తో పాటు అనేక పథకాలను అందించడం జరుగుతుందన్నారు.అదేవిధంగా ఇదిరమ్మ ఇండ్లు నూతన పెన్షన్ లబ్ధిదారుల ఎంపిక తో పాటు అర్హులందరికీ రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందని, వందలాదిమంది విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు ఇంటిగ్రేటెడ్ విద్యాలయాలను ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్టణాలకు ధీటుగా పల్లెలను అభివృద్ధి చేసేందుకు నియోజకవర్గాన్ని నాగర్కర్నూల్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోకి తీసుకురావడం జరిగిందని దీనివల్ల ప్రజలపై ఎలాంటి భారం పడదని అభివృద్ధిలో మాత్రం పట్టడానికి సమానంగా నిధులను మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో తాడూరు సింగల్ విండో చైర్మన్ రామచంద్రారెడ్డి,వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి,సీఈఓ అంజనేయులు, అధికారులు,ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ల ఒరిజినల్ ధ్రువపత్రాల పరిశీలన

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 28( ప్రజా జ్యోతి ప్రతినిధి)**



ప్రత్యేక అవసరాల పిల్లలకు బోధించేందుకు జిల్లాలో 1:3 నిష్పత్తి ప్రకారం ఎంపికైన స్పెషల్ ఎడ్యుకేషన్ బీఈడీ కలిగిన టీచర్ల ఒరిజినల్ సర్టిఫికెట్లను వెరిఫికేషన్ ఈనెల 29వ, 30వ తేదీన మంగళవారం, బుధవారం నిర్వహించనున్నట్లు నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ గోవిందరాజులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.స్పెషల్ బీఈడీ కలిగి డీఎస్సీ 2024 ద్వారా ఎంపికైన ప్రత్యేక అవసరాల విద్యార్థుల బోధన ఉపాధ్యాయుల 1:3 నిష్పత్తి ప్రాతిపదికన ఎంపికైన అభ్యర్థుల వివరాలను నాగర్ కర్నూల్ జిల్లా అను వెబ్సైట్ లో ఉంచడం జరిగిందని చెప్పారు.ఎంపికైన అభ్యర్థులు అక్టోబర్ 29వ, 30వ తేదీలలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఒరిజినల్ సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయించుకోవాలని సూచించారు.రెండు సెట్లు జిరాక్స్ కాపీలతో నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో హాజరు కావాలని డిఇఓ ఒక ప్రకటనలో తెలిపారు.

# రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం విక్రయించుకోవాలి






### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి అక్టోబర్28:** రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం విక్రయించుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ విసి హాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు సివిల్ సప్లై మార్కెటింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు చేసేందుకు ఐకెపి 30, పీఏసీఎస్ 67, మెప్మా 2, రైతులు 2 కేంద్రాలు ప్రారంభించాలన్నారు. వరి ధాన్యం కేంద్రాలు ప్రారంభించని పక్షంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం సన్న రకం వడ్లకు రూ 500 బోనస్ గా చెల్లిస్తుందన్నారు. సన్న రకం, దొడ్డు రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటికే 20 లక్షల గన్ని బ్యాగుల సిద్ధంగా ఉన్నాయని ప్రతి కొనుగోలు కేంద్రానికి గన్ని బ్యాగులు సరఫరా చేయాలని ఆదేశించారు.గన్ని బ్యాగులపై కోడ్ నంబర్ రాయాలని తెలిపారు. అనంత్రం కలెక్టర్ ని ఎస్. పి. సన్మానం చేసిన చైర్మన్.ఈ సమావేశంలో ఎస్. పి. యోగేష్ గౌతమ్,మార్కెట్ చైర్మన్ ఆర్.శివారెడ్డి, వైస్ చైర్మన్ హనుమంతు, మార్కెట్ అధికారులు, డైరెక్టర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా కుల గణన సర్వేను చేపట్టాలి



**-జిల్లావ్యాప్తంగా 1721 బ్లాకులు ఏర్పాటు**
**-అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ నోడల్ ఆఫీసర్,**
**౧150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్**
**-నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 28( ప్రజా జ్యోతి ప్రతినిధి)**
సంబంధిత అధికారులు పారదర్శకంగా కులగల సర్వేను చేపట్టాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారుసోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్,దేవ సహాయం, సంబంధిత శాఖ అధికారులతో కుల గణన చేపట్టేందుకు ముందస్తు సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కుల గణన ప్రక్రియను జిల్లాలో అత్యంత పారదర్శకంగా సజావుగా నిర్వహించేందుకు అధికారులు సంసిద్ధంగా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. త్వరలో ప్రారంభమయ్యే కులగణన ప్రారంభం అవుతుందని, అందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని, అధికారులు కుల గణనలో క్రియాశీలక పాత్ర పోషించాలని కలెక్టర్ తెలిపారు, కుల గణన వేగవంతమయ్యేందుకు సిబ్బందికి సమర్ధవంత శిక్షణా తరగతులను అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కుల గణనకు తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలను క్షేత్రస్థాయి పర్యవేక్షకులుగా నియమించాలని అదనపు కలెక్టర్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.సామాజిక, విద్య, ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ కుల గణన సర్వేకు సంబంధించి సిబ్బంది నియామకాన్ని పూర్తిచేయాలని, ఇంటింటి సర్వే కార్యక్రమం ప్రారంభించే దిశగా అధికారులు సమర్ధవంతమైన ప్రణాళికలను రూపొందించాలని కలెక్టర్ సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ నోడల్ ఆఫీసర్ గా నియమించామని తెలిపారు, కులగణన సర్వేను పకడ్బందీగా నిర్వహించేందుకు ఎన్యుమరేటర్ లను నియమించాలని ఒక్కరికి 150 ఇల్లు కేటాయించాలని, క్షేత్రస్థాయిలో ఇంటింటి సర్వే ద్వారా సేకరించే ప్రశ్నావళిని శిక్షణ తరగతుల్లో సిబ్బందికి పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. కుల గణన సర్వేకు సంబంధించి శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఏలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తతో కులగణన ను పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇందుకోసం జిల్లాలోని మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారులు బాధ్యతాయుతమైన విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారుఈ సమావేశంలో పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, నాగర్ కర్నూల్, కొల్లాపూర్ కల్వకుర్తి, అచ్చంపేట మున్సిపల్ కమిషనర్లు, జిల్లా ముఖ్య ప్రణాళిక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## పెండింగ్ డీఏలు ఇవ్వాలి,పిఆర్సి ప్రకటించాలి

### తాహాసిల్దార్ కు తపస్ ధర్మాగ్రహ వినతి

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ తెలంగాణ ప్రాంత ఉపాద్యాయ సంఘం మక్తల్ శాఖ ఆధ్వర్యంలో నేడు రాష్ట్ర శాఖ పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి మండల తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ ద్వారా వినతి పత్రం సమర్పించడం జరిగింది. అదేవిధంగా ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయడం తో పాటు పిఆర్సి కమిటీ నివేదికను వెంటనే తెప్పించుకొని అమలు చేయాలని వినతిపత్రంతో విన్నవించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో తపస్ మండల అధ్యక్ష కార్యదర్శులు రవీందర్, రాకేష్, గౌరవ అధ్యక్షులు నర్సిరెడ్డి, జిల్లా బాధ్యులు భీమ్ రెడ్డి ,నరసింహ తపస్ నాయకులు వెంకట్ రాములు, రామాంజనేయులు, రవీందర్ రెడ్డి. ,అనిల్ రెడ్డి , శివకుమార్ ప్రవర్ధన్ రెడ్డి, శ్రీకాంత్ ,ప్రసన్న కుమారి, రేణుక ,జ్యోతి తదితరులు పాల్గొన్నారు

## మద్యపానం సేవించి వాహనాలు నడపరాదు: నర్వ ఎస్సై కుర్మయ్య



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి):** వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని మద్యపానం సేవించి వాహనాలు నడిపితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ కుర్మయ్య తెలిపారు. సోమవారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని నర్వ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంపూర్ గేట్ సమీపంలోని రహదారిపై ఎస్సై కుర్మయ్య ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల చాలావరకు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందని ఎస్ఐ గారు హెచ్చరించారు. అలాగే కార్ అద్దలకు బ్లాక్ ఫిలిం ఉపయోగించరాదని ఎవరైనా కార్ అద్దాలకు బ్లాక్ ఫిలిం ఉపయోగిస్తే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కొన్ని సూచనలు చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదు. వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించవలెను. వాహనదారులు రోడ్డుపై వాహనాలను పార్కు చేయరాదు. టూ వీలర్స్ పై ఇద్దరకు మించి ప్రయాణించరాదు. ఆటోలలో ఎక్కువ మంది పిల్లలను మరియు కూలీలను ఎక్కించుకోరాదు. ఆటోలో సీట్ పర్మిట్ ఉన్నంతవరకే ప్యాసింజర్ ఎక్కించుకోవాలి. డ్రైవింగ్ చేస్తూ సెల్ఫోన్ మాట్లాడరాదు. రష్ డ్రైవింగ్ చేయరాదు. పరిమిత వేగంలో వాహనాలు నడపాలి. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని ఎస్ఐ కోరారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

## ఉట్కూర్ ఎస్సై కృష్ణంరాజు






**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి):** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని ఊట్కూరులోని అయ్యప్ప స్వామి దేవాలయం ప్రధాన రహదారిపై ఎస్సై కృష్ణంరాజు అద్వర్యం నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు,ఆర్సి,లైసెన్స్, పెండింగ్ చాలాన్స్, డ్రంక్ అండ్ డ్రైవ్ మొదలగు వాటి పై ఉట్కూరు పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నెంబర్ ప్లేట్ లేని వాహనాలను, సరైన పత్రాలు లేని వాహనాలు కార్ల అద్దాలపై బ్లాక్ ఫిలిం ఉన్న వాటి పై జరిమానా విధించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఊట్కూరు ఎస్సై కృష్ణంరాజు మాట్లాడుతూ నెంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపె వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని,వాహనాలకు హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్లను, ప్రభుత్వం సూచించిన నెంబర్ ప్లేట్లను మాత్రమే ఉపయోగించాలని తెలిపారు. చాలా మంది దొంగతనాలు, దోపిడీలు చేయడానికి నెంబర్ ప్లేట్ లేని వాహనాలను ఉపయోగిస్తున్నారని అలాంటి వాహనాలను ఎవరు ఉపయోగించరాదని, నెంబర్ ప్లేట్లను ఇష్టమొచ్చినట్లు రాసుకోవడం, అనవసర రాతలు రాయరాదని, నెంబర్లు కనిపించకుండా చేస్తున్నారని ఈలాంటి వాటిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు ప్రతి ఒక్కరూ వాహనాలకు నెంబర్ ప్లేట్స్ తప్పనిసరిగా వేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని వాహనాల డాక్యుమెంట్స్ ఆర్సి, లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని వాహనాలను మితిమీరిన వేగంతో నడపారాదని, రాష్ డ్రైవింగ్ చేయరాదు అని, మద్యపానం సేవించి వాహనాలు నడపడరాదని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీసులకు సహకరించాలని మరియు సురక్షితంగా తమ గమ్యస్థానాలు చేరుకోవాలని ఎస్ఐ తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శిగా ఎన్నికైన యాదయ్య గౌడ్



**కల్వకుర్తి అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని బాచుపల్లి లో కాసాని కృష్ణ ముదిరాజ్ కబడ్డీ అకాడమీలో నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికలలో నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యాదయ్య గౌడ్ తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి గా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది అని నాగర్ కర్నూలు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు రానున్న రోజుల్లో మరెన్నో పదవులు చేపట్టాలని ఆయన కోరారు. జిల్లాలో కబడ్డీ క్రీడను అభివృద్ధి చేస్తారని ఆశిస్తున్నాను ఈ ఎన్నిక సహకరించిన తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మరియు వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా డివైస్ ఓ సీతారాం నాయక్, కబడ్డీ అసోసియేషన్ సభ్యులు మ్యకల శ్రీనివాసులు, మల్లయ్య, రమేష్,పురంచంద్,మోహన్ లాల్, భారతి, కల్వకుర్తి వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు అభినందనలుతెలియజేశారు.

# రాష్ట్ర వ్యవసాయ కమీషన్ సభ్యులు కేవీఎన్ రెడ్డికు సన్మానం,



**కల్వకుర్తి,అక్టోబర్ 28( ప్రజా జ్యోతి):** ఇటీవల తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కమీషన్ సభ్యుడిగా నియామకమైన కేవీఎన్ రెడ్డి కు సోమవారం కల్వకుర్తి పట్టణ స్వామి వివేకానంద సేవా బృందం సభ్యులు వంగూర్ మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్వామి వివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో కేవిఎన్ రెడ్డి కు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సేవా బృందం అధ్యక్షుడు శివకుమార్ మాట్లాడుతూ కల్వకుర్తి ప్రాంత నాయకుడు రాష్ట్ర వ్యవసాయ విభాగంలో గౌరవ బాధ్యత చేపట్టడం చాలా సంతోషకరమని అన్నారు. రానున్న రోజుల్లో వ్యవసాయంలో రైతులకు వ్యవసాయ యంత్రాలపై సబ్సిడీతో పాటు కొత్త పథకాలపై రైతులకు మేలు జరిగే విధంగా శ్రీకారం చుట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు దుర్గప్రసాద్,సేవా బృందం సభ్యులు శివరామకృష్ణ,లక్ష్మినర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ పేరుతో ప్రతిఒక్కరు మొక్కలు నాటాలి,

## స్వామి వివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివకుమార్,



**కల్వకుర్తి, అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి):** అమ్మ పేరుతో ప్రతిఒక్కరు మొక్కలు నాటాలని స్వామి వివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివకుమార్ పేర్కొన్నారు.సోమవారంకల్వకుర్తి పట్టణంలోని గాంధీనగర్ ప్రాథమిక పాఠశాలలో స్వామి వివేకానంద సేవా బృందం మై భారత్,జిల్లా యువజన,క్రీడా శాఖల ఆధ్వర్యంలో ఎక్ పెడ్ మా కే నామ్ అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలి అనే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సేవా బృందం ఆధ్యక్షుడు శివకుమార్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ప్రతీఒక్కరు అమ్మ పేరుతో మొక్కలు నాటాలని అన్నారు. మొక్కలు నాటడం వల్ల ప్రకృతితో పాటు కాలుష్యాన్ని నివారించవచ్చని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత,ఉపాధ్యాయులు ప్రదీప్ కుమార్,అంగన్వాడీ టీచర్ ఫాతిమా,సేవా బృందం సభ్యులు లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ ప్రజావాణికి పది వినతులు

**నాగర్ కర్నూల్(టౌన్)ప్రజా జ్యోతి అక్టోబర్ 28:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం నిర్వహించిన ప్రజావాణికి పది వినతులు వచ్చాయని జిల్లా ఎస్పీ కార్యాలయ పి ఆర్ ఓ కార్యాలయం అధికారులు ప్రకటన తెలిపారు.జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ స్వయంగా వినతులను స్వయంగా స్వీకరించారు.ఇందులో తగు న్యాయం గురించి 2 వినతులు భూమి పంచాయతీల గురించి 8 ఫిర్యాదులు వచ్చాయని,ప్రజావాణి లో వచ్చిన వినతులను సంబంధిత ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులు త్వరగా పరిష్కరించేందుకు కృషి చేయాలని ఎస్ పి అధికారులను అదేశించారు.

# సమయపాలన పాటించని అధికారులు

**అలంపూర్, (ప్రజా జ్యోతి) అక్టోబర్ 28:** జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ ఎంపీడీవో కార్యాలయంలో పనిచేసే అధికారులు సమయపాలన పాటించడం లేదనే విమర్శలు వినిపిస్తుంది. సోమవారం ఉదయం 11 గంటలు గడిచిన జూనియర్ అసిస్టెంట్ మహేష్, ఇద్దరు కంప్యూటర్ ఆపరేటర్లు, అటెండర్లు మాత్రమే ఉన్నారు. మండలంలో ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందుతున్నాయా ? దరఖాస్తులు ఎన్ని వచ్చాయి? ఏ అంశాలపై ప్రజలు దరఖాస్తు చేసుకున్నారు? కమిటీలు తదితర వివరాలను ఎవరిని అడగాలో తెలియడం లేదనీ ప్రజలు ఆపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# ఉమ్మడి జిల్లా అండర్ 23 క్రికెట్ జట్టుకు జశ్వంత్ ఎంపిక

## హర్షం వ్యక్తం చేస్తున్న కల్వకుర్తి సీనియర్ క్రీడాకారులు,



**కల్వకుర్తి, అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి):** ఇటీవల మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని క్రికెట్ మైదానంలో నిర్వహించిన క్రికెట్ ఎంపికల్లో కల్వకుర్తి పట్టణానికి చెందిన క్రికెట్ క్రీడాకారుడు జశ్వంత్ ఉమ్మడి జిల్లా అండర్ 23 జట్టుకు ఎంపికైయ్యాడు.వచ్చే నెల నవంబర్ 4వ తేదీ నుంచి వరంగల్ జిల్లా కేంద్రంలోని మైదానంలో జరగబోయే తెలంగాణ ఉమ్మడి జిల్లాల అండర్ 23 మహహబూబ్ నగర్ జిల్లా జట్టుకు కల్వకుర్తి పట్టణానికి చెందిన జశ్వంత్ ఎంపిక కావడం ఈ ప్రాంతానికి గర్వకారణమని సోమవారం కల్వకుర్తి పట్టణానికి చెందిన పలువురు సీనియర్ క్రీడాకారులు హరికిషన్ శర్మ, నవీన్,ఖలీల్, జమ్ముల శ్రీకాంత్,జహీర్,మూర్తి,రాము,మహేష్ రెడ్డి,చెన్నకేశవులు, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాల టోర్నీలో జశ్వంత్ చక్కగా రాణించి జిల్లా జట్టుతో పాటు కల్వకుర్తి ప్రాంతానికి మంచి పేరు తేవాలని వారు కోరారు.



## మృతుడి కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం

(ప్రజా జ్యోతి అక్టోబర్28/ తలకొండపల్లి)

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల పరిధిలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన కమటం వెంకటయ్య అకస్మాత్తుగా మరణించడం జరిగింది. గ్రామ మాజీ సర్పంచ్ హైమావతి రమేష్ ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3,000 వేల రూపాయలు గ్రామ మాజీ సర్పంచ్ హైమావతి రమేష్ 2,000 వేల రూపాయలు మొత్తం 5000లి రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రాజు, పాండురంగయ్య,విష్ణు, ఎల్లయ్య,అసత్, శ్రీనివాసులు,జంగయ్య, హుస్సేన్,ఐలయ్య, ఈదమయ్యా,శ్రీశైలం, జహంగీర్, గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ధన్వంతరి స్వామీ విగ్రహ ప్రతిష్ట, సామూహిక కళ్యాణం లో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణా రావు, కార్పొరేటర్ రవీందర్ రెడ్డి...



కూకట్ పల్లి, అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి) :

కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ శ్రీ సాయి నాగేంద్రాలయములో శ్రీ ధన్వంతరి స్వామీ వారి విగ్రహ ప్రతిష్ట స్వామీ వారి సామూహిక కళ్యాణం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి దేవాలయ నిర్మాణ కార్యక్రమాన్ని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అంబటి సునీల్, దేవాలయ నిర్మాణం విగ్రహ దాత పి.త్రికోటేశ్వర రావు తోపాటు నాయకులు మందడి సుధాకర్ రెడ్డి,బొట్టు విష్ణు, దేవులపల్లి కృష్ణామూర్తి, వెంకటేశ్వర్లు, రంగంపేట్ శ్రీనివాస్ ముదిరాజ్, బాజని నాగేందర్ గౌడ్,ప్రేమ్ కుమార్, యం.సుధాకర్, భక్తులు పాల్గొన్నారు.

## పుష్పా రెడ్డి ని పరామర్శించిన ఇంచార్జ్ బండి రమేష్



కూకట్ పల్లి, అక్టోబర్ 28 ( ప్రజా జ్యోతి )

కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి ని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పరామర్శించారు. పుష్పరెడ్డికి ఇటీవల అనారోగ్యానికి గురై మోకాళ్ళకు ఇటీవలే శస్త్ర చికిత్స చేయించుకున్నారు. బండి రమేష్ బాల నగర్ లోని ఆమె నివాసంలో సోమవారం కలిసి పరామర్శించారు త్వరగా కోలుకొని పార్టీ కార్యక్రమంలో యధావిధిగా చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, దినేష్ కుమార్, శ్రీకాంత్ పటేల్, యుగంధర్ ,అస్లాం, అరుణ్, నయీమ్ , కిట్టు, మధు, అశోక్ తదితరులు పాల్గొన్నారు...

# దమ్ముంటే రాజీనామా చేసి పోటీ చేసి గెలువు...

**- 95 శాతం అభివృద్ధి చేశాను అంటున్నావు నీ ఇంట్లో నుంచి తెచ్చావా!!**

**- బిజెపి, కాంగ్రెస్ ఒక్కటైతే సీఎం రేవంత్ రెడ్డి బిజెపిని ఎందుకు తిడతాడు..**

**- పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓట్లు బిజెపికి వేయించింది నిజం కాదా!**

**- కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి.**





కూకట్ పల్లి, అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి )

కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నీకు దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తిరిగి ఎన్నికల్లో గెలవాలని కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి సవాల్ విసిరారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సుద్దపూస మాటలు మానుకో చెరువుల అభివృద్ధి పేరుతో చెరువు స్థలాలను మాయం చేసి, అక్రమంగా సంపాదించింది నిజం కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ లోకి బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అభివృద్ధి పేరుతో వస్తే రాజీనామా చేయాలని సవాల్ విసురుతున్నావు కదా. గతంలో నీకు టిడిపి వాళ్ళు ఓట్లు వేసి గెలిపిస్తే నువ్వు కూడా అభివృద్ధి పేరుతోనే కదా టీఆర్ఎస్ పార్టీలోకి పోయావు అప్పుడు నువ్వు రాజీనామా చేసావా!!!! అసలు నీకు దమ్ముంటే గత ఎన్నికల్లో 95 శాతం అభివృద్ధి జరిగిందని ఎన్నికల్లో కెళ్ళి ప్రజలు నిన్ను నమ్మి గెలిపించారు...!!! సరే అదే మాట ఇప్పుడు చెప్పి రాజీనామా చేసి ఇప్పుడు ఎన్నికల్లోకి రా!!! ఎమ్మెల్యే పదవి కి రాజీనామా చేసి ఎన్నికల్లో పోటీ చేయాలని డిమాండ్ చేశారు. అసలు నువ్వు నమ్ముకున్న పార్టీకి మోసం చేసి టిఆర్ఎస్ లో చేరలేవా? ఇది ప్రజలకు తెలియదా? అని అన్నారు. అభివృద్ధికి విఘాతం కలిగిస్తూ కాంగ్రెస్ పార్టీని విమర్శలు చేస్తే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు భవిష్యత్తులో రాజకీయ పుట్టగతలే ఉండవని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని, బిఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో ఉద్యమకారులపై అక్రమ కేసులు పెట్టించి ఉద్యమకారులను అణిచివేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. బిజెపి కాంగ్రెస్ ఒకటేనని మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గత పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ కేడర్ తో బిజెపికి పని చేయించి ఓట్లు వేసి టిఆర్ఎస్ అభ్యర్థికి మోసం చేసింది నువ్వు కాదా అని ప్రశ్నించారు. కూకట్ పల్లి నియోజకవర్గ ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో ఎవరు ఏ విధంగా రాజకీయాల్లో రాణిస్తారో కాలమే నిర్ణయిస్తుంది ఇది ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గమనించాలన్నారు.

# బిఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు సరికావు

**- కార్యకర్తలకు అండగా ఉంటాం**

**- బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పట్లోళ్ల కార్తిక్ రెడ్డి**

**- సంగారెడ్డి జైలులో కార్యకర్తలను పరామర్శించిన కార్తిక్ రెడ్డి**




చేవెళ్ల అక్టోబర్ 28(ప్రజా జ్యోతి):

బిఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు సరికావని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు. సోమవారం చేవెళ్ల మండల బిఆర్ఎస్ నాయకులతో కలిసి అక్రమ కేసులు వేసి సంగారెడ్డి జైల్లో ఉన్న బిఆర్ఎస్ కార్యకర్తలను పరామర్శించి ధైర్యం చెప్పి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి బిఆర్ఎస్ కార్యకర్తల మీద నాయకులు మీద అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపడం అలవాటైపోయిందని అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని అల్లవాడ గ్రామంలో దసరా పండుగ రోజు వ్యక్తుల మధ్య జరిగిన చిన్న గొడవలో 14 మంది మీద కేసులు పెట్టి ముగ్గురు వ్యక్తులను జైలుకు పంపారన్నారు. వారిని కలిసి సంఘీభావం తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్యకర్తల మీద కేసులు పెట్టి ప్రజలను భయాందోళన గురి చేస్తు ప్రభుత్వం రాజకీయం చేస్తుందని దీనికి పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కనీస వేతనాల మాజీ చైర్మన్ నారాయణ, మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, మాజీ సర్పంచులు అంజన్ గౌడ్, నరహరి రెడ్డి, రాజు, మాజీ ఉపసర్పంచ్ కసిరే వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శి ఊరడి రాంప్రసాద్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్, బ్యాగరి నర్సింలు, తెలుగు నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## సి.సి రోడ్డు పనులను ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్

(ప్రజాజ్యోతి అక్టోబర్28/ తల కొండపల్లి)

కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల పరిధి వెల్జాల్ గ్రామంలో సోమవారం గ్రామస్థులతో కలిసి బీ.సి కాలనీలో 10 లక్షల రూపాయల సి.సి రోడ్డు పనులను బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సి ఎల్ శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. వారితో పాటు ఈ కార్యక్రమంలో, జడ్పీ కో ఆప్షన్ మాజీ సభ్యుడు మూజీబూర్ రహెమాన్,మాజీ ఎంపీటీసీ శ్రీనివాస మూర్తి పిఆర్ ఏఈ విక్రమ్ రెడ్డి,కార్యదర్శి శరత్,మాజీ ఉప్ప సర్పంచ్ అజీజ్, నర్సింహ,నాయకులు నరందర్ గౌడ్,వెంకట్ రెడ్డి,విజయ్ కుమార్, యాదయ్య, దర్శన్,అభిలాష్ గౌడ్,విజయ యాదవ్,బాలస్వామి, రవి,పరంధాములు,యాదగిరి,మధు,సాయి తదితరులు పాల్గొన్నారు



# డిడబ్ల్యూఓ, డీసీపీఓ అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలి

## స్త్రీ, శిశు సంక్షేమ శాఖ జేడీకి అనాథల అధ్యక్షులు వెంకటయ్య విజ్ఞప్తి



**ముషీరాబాద్, అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి) :** జోగులాంబ గద్వాలా జిల్లలో ఇటీవల మైనర్ బాలిక రాజేశ్వరి ఆత్మహత్య చేసుకొన్న సంఘటనలో అక్కడి డిడబ్ల్యూఓ, డీసీపీఓ, చెల్డ్ వెల్ఫర్ కమిటీ సభ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కమీషనర్ కార్యాలయంలో జేడీ అడ్మిన్ సునందను కలిసి కోరినట్లు అంజలీ తెలంగాణ అనాథల హక్కుల పరిరక్షణ సంస్థ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు, అనాథ హక్కుల పోరాట వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్క వెంకటయ్య తెలిపారు. ఆయన మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా రాజేశ్వరి పని చేస్తున్న ఇంటి యజమాని దొంగతనం చేసిందని తప్పుడు ఆరోపణలు చేసి కుంట్ర పూరితంగా తప్పుడు పోలీస్ కంప్లైంట్ చేయడంతోనే మైనర్ బాలిక మానసిక వ్యధ కల్గించడమే కాకుండా పోలీస్ అధికారులు మల్లీ మల్లీ పోలీస్ స్టేషన్ కు పిలిపించి తీవ్రంగా ఇబ్బదులు పెట్టడం వల్లే రాజేశ్వరి ఆత్మహత్య చేసుకుందని అన్నారు. చేయని తపుకు పోలీస్ స్టేషన్ కు పిలిపించడంవల్లే పరువు పోతుందని రాజేశ్వరి ఆత్మహత్య చేసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ అధికారులను సర్వీస్ నుండి లైఫ్ టైం రిమూవ్ చేయడమే కాకుండా మర్డర్ కేసు పెట్టి రిమాండ్ చేయాలన్నారు. అక్కడి పోలీస్ అధికారులు కూడా న్యాయం చేయకుండా యజమానికి వత్తాసు పలుకుతూ చట్ట విరుదంగా వ్యవహరించడం సిగ్గు చేటని అన్నారు. మైనర్ బాలికల విషయంలో పోలీస్ అధికారులు వెంటనే స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులు సమాచారం ఇచ్చి వారికీ హ్యాండోవర్ చేయాలి కానీ అక్కడ పోలీస్ అధికారులు ఆలా చేయలేదన్నారు. అమ్మాయి తీవ్రంగా ఇబ్బందులు పడి ఆత్మహత్య చేసుకొనే అంత వరకు మౌనం పటించారని అన్నారు. మంత్రి సీతక్క, సెక్రటరీ, కమిషనరేట్ అధికార్ల నిర్లక్ష్యం వల్లే తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో మైనర్ బాలికలకు, అనాథలకు ఎలాంటి రక్షణ లేదన్నారు. భారత రాజ్యాంగం సంక్షేమ రాజ్యాంగం కానీ అధికారులు నిర్లక్ష్యం వల్లే అన్యాయంగా ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. సీఎం, సీస్, డీజీపీ గవర్నర్ లు వెంటనే స్పందించి 3 రోజులో రాజేశ్వరి కుటుంబాన్ని ఆదుకొని న్యాయం చేయాలన్నారు. లేని పక్షంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కార్యాలయంకి తాళం వేస్తామని హెచ్చరించారు. ఆర్టికల్-19 ప్రకారం శాంతియుతంగా నిరసన చేస్తామన్నారు. తమకు ఎలాంటి ఇబ్బంది ఎదురయినా ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఎంఆర్పీఎస్ సిటీ వైస్ ప్రెసిడెంట్ మునిరతి రామకృష్ణ, జూబ్లీహిల్స్ ఇంజఛార్జ్ కొల్లాపూర్ గాంధీ కుమార్ ఉన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజేపి సత్తా చాటాలి

### - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి
### - మండల బిజెపి అధ్యక్షులు తాండ్ర రవీందర్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు
### - లక్ష్యం అధిగమించేలా సభ్యత్వ నమోదు నిర్వహించాలి

యాచారం, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి): బిజెపితోనే దేశ అభివృద్ధి మరింత సాధ్యమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి అన్నారు. మండల బిజెపి అధ్యక్షులు తాండ్ర రవీందర్ ఆధ్వర్యంలో సోమవారం మంతన్ గౌరెల్లి, చౌదర్పల్లి పలు గ్రామాల్లో ఇంటింటా తిరుగుతూ బిజెపి సభ్యత్వ నమోదు నిర్వహించారు. లచ్చిరెడ్డి మాట్లాడుతూ.. సభ్యత్వ నమోదుపై నిర్లక్ష్యం చూపరాదని సభ్యత్వ నమోదుకై లక్ష్యాన్ని అధిగమించేలా అన్ని స్థాయిల నాయకులు కృషి చేయాలని అన్నారు. దేశంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన ఏకైక పార్టీ బిజెపి అన్నారు. సభ్యత్వ నమోదుకై రెండు రోజుల వ్యవధి ఉండడంతో సభ్యత్వ నమోదును మరింత వేగవంతం చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు. పార్టీ శ్రేణులు నిరంతరం ప్రజలతో మమేకమవుతూనే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటేలా అత్యధిక స్థానాల్లో సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలు గెలుపొందేలా పనిచేయడానికి సన్నద్ధం కావాలని సూచించారు. సభ్యత్వ నమోదులో ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ముగిసిన ఎస్ఎఫ్ఏ చాంపియన్‌షిప్స్ పోటీల సందడి

### ఓవరాల్ చాంపియన్‌గా విజ్ఞాన్స్ బో ట్రీ స్కూల్

**ముషీరాబాద్, అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి) :**

స్పోర్ట్స్ ఫర్ ఆల్(ఎస్ఎఫ్ఏ) ఆరో ఎడిషన్ హైదరాబాద్ అంచె పోటీలు సోమవారం ఘనంగా ముగిశాయి. అథ్లెటిక్స్, హ్యాండ్‌బాల్, హాకీ, కరాటే, స్కేటింగ్, వాలీబాల్ ఆటల్లో టైటిళ్లు కొల్లగొట్టిన నిజాంపేటలోని విజ్ఞాన్స్ బో ట్రీ స్కూల్ ఓవరాల్ చాంపియన్‌గా నిలిచింది. సగర్వంగా విజేత ట్రోఫీని అందుకుంది. అగ్రస్థానం హెూరాహెూరీగా తలపడ్డ ది ఫ్యూచర్ కిడ్స్ స్కూల్(పుప్పల్ గూడ) మొదటి రన్నరప్ టైటిల్ సొంతం చేసుకుంది. ఢిల్లీ పబ్లిక్ స్కూల్(ఖాజాగూడ) బాస్కెట్‌బాల్‌లో ఉత్తమ పాఠశాలగా నిలవగా, మేరు ఇంటర్నేషనల్ స్కూల్ ఫుట్‌బాల్‌లో ఉత్తమ జట్టుగా ఎంపికైంది. చిరెక్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు చెందిన ధ్రువ పుతుంబక గోల్డెన్ బాయ్ టైటిల్ గెలిచాడు. అథ్లెటిక్స్, స్కేటింగ్ అండర్-8, అండర్ -9 విభాగాలలో అతను ఒక స్వర్ణం, రెండు రజతాలు గెలిచాడు. అండర్ 12 స్విమ్మింగ్, అథ్లెటిక్స్ లో 4 స్వర్ణాలు, ఒక రజతం గెలిచి సత్తా చాటిన ఢిల్లీ పబ్లిక్ స్కూల్( ఖాజాగూడ) విద్యార్థి సంయుక్త, అండర్ 16 అథ్లెటిక్స్, స్విమ్మింగ్ పోటీల్లో 4 బంగారు, 2 రజత పతకాలు సాధించిన రాయదుర్గంలోని ఒయాసిస్ స్కూల్‌కు చెందిన జోహన్నా షిజు సంయుక్తంగా గోల్డెన్ గర్ల్ టైటిల్ అందుకున్నారు.

## చేవెళ్ల నూతన ఆర్డీవోగా చంద్రకళ



**చేవెళ్ల అక్టోబర్ 28(ప్రజా జ్యోతి):** చేవెళ్ల నూతన ఆర్డిఓ గా చంద్రకళ బదిలీపై వచ్చారు. ఆర్డిఓ చంద్రకళ గతంలో సచివాలయంలో అడ్మినిస్ట్రేట్ ఆఫీసర్ గా విధులు నిర్వహించారు. ప్రభుత్వం చేపట్టిన బదిలీలో భాగంగా ఆమె చేవెల్లకు వచ్చారు. చేవెళ్లలో ఆర్డీవో గా విధులు నిర్వహించిన సాయిరాం సికింద్రాబాద్ కు రెవెన్యూ డివిజన్ ఆఫీసర్ గా బదిలీపై వెళ్లారు.

## శ్రీ భువన్ మోటార్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..!





**నందిగామ, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి):** షాద్నగర్ పట్టణంలోని పరిగి రోడ్డులో గిరమ్మ పోషయాల శ్రీ భువన్ మోటార్స్ ను షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. యువత ఇతరుల మీద ఆధారపడకుండా స్వయం శక్తితో ముందుకు వెళ్లాలని అన్నారు వ్యాపారం రంగంలో రాణించినప్పుడే మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేందర్, ఆనందం, అంజయ్య, జగన్, వీరేష్, కిష్టయ్య, నరసింహ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దళితులపై దాడి చేస్తే సహించేది లేదు..!

### ఎమ్మార్పీఎస్ కొత్తూరు మండల అధ్యక్షుడు పెంటన్నోళ్ల రవికుమార్ మాదిగ





**నందిగామ, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి)** దళితులను ఇబ్బందులకు గురి చేస్తే వారిపై దౌర్జన్యంగా దాడి చేస్తే సహించేది లేదని కొత్తూరు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పెంటనోళ్ల రవికుమార్ మాదిగ హెచ్చరించారు. కొత్తూరు టిఆర్ఎస్ నాయకులు దేవేందర్ యాదవ్ అతని అనుచరులు ప్రహరీ గోడను కూల్చి వేశారని ఆరోపిస్తూ కొత్తూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు అని అన్నారు. ఇకపై దళితులను చిన్నచూపు చూస్తే వారిపై దౌర్జన్యాలు చేసే సహించేది లేదని అన్నారు. పోలీసులు విచారణ జరిపి వెంటనే అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని వీడలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని అన్నారు.

# టీ కన్సల్ట్‌తో స్ట్రైపుల్ జాయింట్ వెంచర్ అగ్రిమెంట్

## టీహబ్‌లో అంకురార్పణ : హెచ్ఆర్ సేవల్లో ప్రత్యేకత కలిగిన స్ట్రైపుల్



**ఘట్కేసర్, అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి) :** తెలుగు వారి టెక్నాలజీ సత్తాను అంతర్జాతీయ స్థాయికి చేర్చేందుకు టీ కన్సల్ట్‌కు అంకురార్పణ చేసిన సంస్థ చైర్మన్ సందీప్ మఖ్తల మరో ప్రముఖ సంస్థకు అంతర్జాతీయ అవకాశాలు కల్పించేందుకు ముందుకు వచ్చారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆవిష్కరణల కేంద్రం టీ హబ్‌లో రూపుదిద్దుకొని హెచ్ఆర్ సేవల రంగంలో అవకాశాల కోసం ప్రయత్నిస్తున్న దేవర్ష్ సంస్థతో టీకన్సల్ట్ జాయింట్ వెంచర్ ఒప్పందం కుదుర్చుకున్నట్టు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఇంక్యుబేటర్ కేంద్రంగా గుర్తింపు పొందిన టీ హబ్ కేంద్రంగా ఉన్న దేవర్ష్ సొల్యూషన్స్ ద్వారా ద్వారా మానవ వనరుల నిర్వహణ(హెచ్ఆర్ సొల్యూషన్స్)కు సంబంధించి స్ట్రైపుల్ సాఫ్ట్‌వేర్ ను రూపొందించారు. కృత్రిమ మేథ ద్వారా ఫేషియల్ రికగ్నిషన్ విధానంలో హాజరను ఆటోమేటిక్‌గా ట్రాకింగ్ చేయడం, వేతనాల చెల్లింపును సమన్వయం చేయడంలో ఈ సాఫ్ట్‌వేర్ ఎంతో విభిన్నతతో పని చేస్తుందన్నారు. మానవ వనరుల డేటాను ఇటు ఉద్యోగి అటు సంస్థ పరంగా సరైన రీతిలో సమన్వయం చేసేందుకు అడ్వాన్స్ట్ టెక్నాలజీ ద్వారా సేవలు అందిస్తుందన్నారు. సాస్ ప్లాట్‌ఫాం కేంద్రంగా పనిచేసే ఆ సాఫ్ట్‌వేర్ అన్ని రంగాల యొక్క మావన వనరుల నిర్వహణ సవాళ్లను అధిగమించేలా రూపొందించ బడిందన్నారు. ప్రత్యేకమైన బృందం ద్వారా నిరంతరం సేవలు అందిస్తూ తన ప్రత్యేకతను కలిగి ఉందన్నారు. ఈ సందర్భంగా సందీప్ మఖ్తల మాట్లాడుతూ చిన్న, మధ్యతరహా సంస్థలు ప్రస్తుతం మానవ వనరుల నిర్వహణ విషయంలో పెద్ద సవాళ్లనే ఎదుర్కొంటున్నాయని అన్నారు. దీంతోపాటుగా పెద్ద సంస్థలకు సైతం సేవలు అందించే విధంగా స్ట్రైపుల్ సాఫ్ట్‌వేర్ రూపొందించారు. అందుకే వీరితో కలిసి ముందుకు సాగేందుకు సిద్ధమయ్యామని అన్నారు. అధునాతన మానవ వనరుల సేవలు అందించే క్రమంలో టీ కన్సల్ట్ తో ఒప్పందం కుదుర్చుకోవడం తమకెంతో సంతోషంగా ఉందని దేవర్ష్ సొల్యూషన్స్ సీఈఓ వెంకట్ బూర పేర్కొన్నారు.

## ఎన్ఐటి సిల్చార్ సహకారంతో నెఫ్రో కేర్ డయాలసిస్ యంత్రం

### అందుబాటు ధరలకే స్వదేశీ డయాలసిస్ యంత్రాలు

**ఘట్కేసర్, అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి) :** నెఫ్రో కేర్ ఇండియా లిమిటెడ్, సిల్చార్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సహకారంతో రిమోట్‌గా పర్యవేక్షించబడే ఏఐ- ఎనేబుల్డ్ స్మార్ట్ హీమో డయాలసిస్ మెషిన్ యొక్క నమూనాను అభివృద్ధి చేస్తోందని కంపెనీ సీనియర్ అధికారి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సిల్చార్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సహకారంతో కంపెనీ, పశ్చిమ బెంగాల్‌లోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ అండ్ బయోటెక్నాలజీ నుండి గ్రాంట్‌తో ప్రోటోటైప్‌ను అభివృద్ధి చేస్తోందన్నారు. ఇది రాబోయే 7-8 నెలల్లో సిద్ధంగా ఉంటుందని భావిస్తున్నట్లు నెఫ్రో కేర్ వ్యవస్థాపకుడు, ఎండి, సిఈఓ ప్రతిమ్ సేన్‌గుప్తా పేర్కొన్నారు.

## జాతీయ క్రీడా పోటీలకు ఎంపికైన హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి

**అబ్దుల్లాపూర్మెట్ అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి)** హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ప్రథమ సంవత్సరం విద్యనభ్యసిస్తున్న విద్యార్థి ఎన్.ధోని గత ఆదివారం ఉస్మానియా యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం వారు నిర్వహించిన ఇంటర్ కాలేజీఏట్ క్రాస్ కంట్రీ రేస్ (10 కిలోమీటర్లు) పోటీల్లో పాల్గొని మూడవ స్థానంలో నిలిచాడు. వచ్చేనెల నవంబర్ లో మహారాష్ట్రలో నిర్వహించే భారత జాతీయ క్రాస్ కంట్రీ రేస్ పోటీలకు ధోని ఎంపిక కావడం జరిగింది. యూనివర్సిటీ స్థాయిలో జరిగిన టీం ఛాంపియన్షిప్ పోటీల్లో పి.అరవింద్ (బీకాం), ఎం.హరి ప్రసాద్ (బీఎస్సీ),బి. అరవింద్ (డీఎస్సీ), హెచ్. గోపాల్ (బీకాం) లతో కూడిన హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టు మూడవ స్థానంలో నిలిచింది. విజేతలను హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. జ్యోత్స్న ప్రభ, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ కే అనిత ఇతర అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.





## ప్రజలకు నాణ్యమైన సేవలే ప్రధాన లక్ష్యం : కమిషనర్

### బాధ్యతలు స్వీకరించిన నూతన కమిషనర్ బి.చంద్రశేఖర్ నూతన కమిషనర్ ను సన్మానించిన ఛైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్

**ఘట్కేసర్, అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి) :** ఘట్కేసర్ నూతన మున్సిపల్ కమీషనర్ గా బి.చంద్రశేఖర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు, బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ బి.చంద్రశేఖర్ ను ఛైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ సన్మానించారు. ప్రస్తుత కమిషనర్ ఎండీ సాబేర్ అలీ కి ఇన్నిరోజులు మున్సిపల్ కమీషనర్ గా సేవలు అందించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా నూతన కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన మౌళిక సదుపాయాల కల్పనతోపాటు, నాణ్యమైన సేవలు అందించడమే ప్రధాన లక్ష్యమని ఘట్కేసర్ మున్సిపల్ నూతన కమిషనర్ బి.చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన కమిషనర్ కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్ రెడ్డి, కొమ్మగోని రమాదేవి మహిపాల్ గౌడ్, బండారు ఆంజనేయులు గౌడ్, జహంగీర్, బేతల నర్సింగ్ రావు, కుతాడి రవీందర్, మాజీ ఎంపీటీసీ చిలుగురి గోపాల్ రెడ్డి, మాజీ బ్యాంక్ డైరెక్టర్ బొక్క ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






## ప్రజలకు అందించిన సేవలు కొనియాడదగినవి

**- మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు**

**- మాజీ సర్పంచ్ తేరటి యాదయ్య ప్రథమ వర్ధంతి**

**యాచారం, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి):** గ్రామాభివృద్ధిలో మాజీ సర్పంచ్ గా యాదయ్య చేసిన సేవలు కొనియాడదగినవని మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు అన్నారు. యాచారం మాజీ సర్పంచ్ తేరటి యాదయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా వెంకటేశ్వర్లు ఇతర నాయకులు, కుటుంబ సభ్యులతో కలిసి యాదయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. నిజాయితీతో ప్రజల కోసం పనిచేసిన ప్రజా ప్రతినిధిగా పేరు సంపాదించుకోవడం కొందరికే సాధ్యమని అలాంటి పేరును సంపాదించుకున్న వారిలో యాదయ్య ఒకరు అని అన్నారు. ఓవైపు కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి పనిచేస్తూనే మరోవైపు మాజీ సర్పంచ్ గా ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయం అన్నారు. కార్యక్రమంలో నాయకులు బట్టు శ్రీనివాస్, పొలమోని రామకృష్ణ, పాశం జయప్రకాష్ ఇతరులు ఉన్నారు.

## పేద విద్యార్థినికి 1 లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేసిన తీన్మార్ మల్లన్న

**-ఎంబిబిఎస్ లో సీటు వచ్చినా కూడా చదువుకోలేని పరిస్థితి**

**-చదువుకు అడ్డం ఆర్థిక ఇబ్బందులే**

**-ఇబ్బందులు లేకుండా చదువు కొనసాగించడానికి లక్ష రూపాయల సహాయం**

**-క్యూ న్యూస్ అధినేత MLC తీన్మార్ మల్లన్న**

**-అడగగానే హెల్ప్ చేసిన తీన్మార్ మల్లన్నకు ప్రత్యేక ధన్యవాదాలు**

**-డాక్టర్ బాల శ్రీనివాస్,సంతోష్**



**ప్రజా జ్యోతి అక్టోబర్ 28**

నల్లగొండ జిల్లాలోని చింతపల్లి మండలానికి చెందిన ఇటిక్యాల మంజుల కి ముగ్గురు ఆడపిల్లలు.ఆ ముగ్గురు ఆడపిల్లల చదువుకు ఎలాంటి డోకా లేకుండా ఆ తల్లి అక్కడ ఇక్కడ పనిచేస్తూ చదివించుకుంటుంది. ఆ పిల్లల్లో రెండవ పాప మహిత కి ఎంబిబిఎస్ లో సీట్ రావడం జరిగింది. కానీ ఆర్థికంగా ఇబ్బందులు ఉండడం వల్ల చేర్పించడానికి అనేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో డాక్టర్ బాల శ్రీనివాస్ సంతోష్ వీళ్ళ కుటుంబ సమస్యలను ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న దృష్టికి తీసుకు వెళ్లడంతోనే ఇమ్మిడియట్లీగా పాప చదువుల నిమిత్తం 1 లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ ప్రతి పేద బిడ్డ చదువుకోవాలి ప్రతి పేద బిడ్డకు అంతో ఇంతో ఉన్నవాళ్లు సహాయం అందించాలి ఈడబ్ల్యూఎస్ ద్వారా ఇంకా చాలా ఇబ్బందులకు కొనసాగుతున్నారు విద్యార్థులు ఎస్సీ, ఎస్టీ బీసీ పిల్లలు ఇబ్బందులు పడుతూ చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది మంచిర్యాంకు వచ్చినా కూడా మంచి సీట్లు రాక మంచి సీట్లు వచ్చినా కూడా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పేదింటి బిడ్డలను ఆదుకోవాల్సిందిగా నా మనవి.



## చలో హైదరాబాద్ మహా ధర్నా గోడపత్రిక ఆవిష్కరణ

**అబ్దుల్లాపూర్ మెట్ అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి)**

తెలంగాణ ఆటో డ్రైవర్ స్ యూనియన్ ఆటో డ్రైవర్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నవంబర్ 5 న తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలంటూ అబ్దుల్లాపూర్మెట్ మండలం రావి నారాయణరెడ్డి కాలనీలో సోమవారం చలో హైదరాబాద్ మహా ధర్నా గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ అజ్మీర్ హరి సింగ్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు ముఖ్య అతిథులుగా విచ్చేసి గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో డ్రైవర్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టే మహా ధర్నా కార్యక్రమంలో కార్మికులందరూ భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బి ఓ సి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ప్రసాద్, ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు కేతరాజు నరసింహ, ఆటో యూనియన్ డ్రైవర్లు కార్మికులు నాయకులు వేటూరి ఈశ్వరయ్య, ధూపం మధు, వెంకటేష్, రాములు, నన్నే సాబ్, హైమద్ పాల్గొన్నారు.

## డా.ఆనందం దుర్గాప్రసాద్ కు కళాశాల స్టాఫ్ క్లబ్ తరపున ఆత్మీయ సన్మానం



**అబ్దుల్లాపూర్ మెట్ అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్రస్థాయి ఉత్తమ గ్రంథపాలకుడు అవార్డు గ్రహీత డా.ఆనందం దుర్గాప్రసాద్ ను కళాశాల విద్య కళాశాల స్టాఫ్ క్లబ్ తరపున ఆత్మీయ అభినందన ఏర్పాటుచేసి కళాశాల అధ్యాపకులు సన్మానం చేయడం జరిగిందని స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జోత్స్న ప్రభ మాట్లాడుతూ కళాశాల గ్రంథపాలకులు డా. ఆనందం దుర్గాప్రసాద్ కు రాష్ట్రస్థాయి అవార్డు రావడం ఎంత సంతోషంగా ఉందని, దుర్గాప్రసాద్ విద్యార్థులకు గ్రంథాలయ సమాచార సేవలను టెక్నాలజీ ద్వారా ఎల్లప్పుడూ విద్య మరియు పోటీ పరీక్షల సమాచారాన్ని సోషల్ మీడియా ద్వారా సమాచారాన్ని అందచేయటం ద్వారా విద్యార్థులు తమ భవిష్యత్తుని కేంద్ర రాష్ట్ర విశ్వవిద్యాలయాలలో పోటీ పరీక్షలలో తొందరగా జీవిత నిర్మాణం చేసుకుంటున్నారని తెలిపారు. కళాశాల స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కళాశాలలో గ్రంథాలయ సేవలు విద్యార్థులు వినియోగించుకోవాలని, తద్వారా అకాడమిక్ పోటీ పరీక్షల్లో రాణించవచ్చని గ్రంథాలయ సేవలను స్టాఫ్ క్లబ్ ద్వారా అధ్యాపకులు అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి, డా.ఇందిరా, అకాడమిక్ కోఆర్డినేటర్ డా. నరసింహ, డా.వెంకటేశ్వర్లు, డా.యాదగిరి రెడ్డి, నరసింహ, డా.నాగరాజు, డా.శ్రీపతి నాయుడు, డా.శశిధర్, మక్లా, డా.నాగేంద్ర, డా.గీత, డా. అపర్ణ చతుర్వేది, డా.యాదగిరి, విద్యాసాగర్, డా.అనిత, డా. అవేష్ మొహియుద్దీన్, అన్ని విభాగాల అధ్యాపకులు, వివిధ కళాశాల గ్రంథ పాలకులు డా.అమరేందర్ రెడ్డి, డా. మంజు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ నగర్ లో హాస్టల్స్ ను నిషేధించాలని నిరసన

### – కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం లో గల కొండాపూర్ డివిజన్ లోని శ్రీరాం నగర్ ఏ బ్లాక్ కాలనిలో హాస్టల్స్ ఏర్పాటు ను నిరసిస్తూ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం రోజు కాలనిలో ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు శివకుమార్ మాట్లాడుతూ కమర్సియల్ హాస్టల్స్ ఏర్పాటు వల్ల కాలనిలో నివాసం ఉండే సాధారణ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపించారు తాగడానికి నీరు సరిపోవడం లేదని, డ్రైనేజి సమస్య ఏర్పడుతుందని అన్నారు. హాస్టల్స్ లో ఉండే వారు రాత్రుల్లో తాగి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని, గొడవలు,దొంగ తనాలు జరుగుతున్నాయని, మత్తు పదార్తాలకు అలవాటు పాడి కాలనిలో న్యూసీన్స్ సృష్టిస్తున్నారని,జీ.హెచ్.ఎం.సి, పోలీసులకు పిర్యాదులు కూడా చేశామని అన్నారు. ట్రాఫిక్ సమస్య తో పాటు పార్కింగ్ సౌకర్యాలు లేకపోవడం తో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.హాస్టల్స్ ఏర్పాటు కు కాలనీ వాసులు తమ ఇండ్లను హాస్టల్స్ కు ఇవ్వొద్దని కాలనీ వాసులకు విజ్ఞప్తి




చేశారు.ఈ నిరసన కార్యక్రమానికి సి బ్లాక్ అసోసియేషన్ సభ్యులు కూడా పూర్తి మద్దతు నిస్తున్నట్లు తెలిపారు.హాస్టల్స్ వద్దు, రెసిడెన్సీయల్ ముద్దు అని స్లొగన్స్ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో విజయ లక్ష్మి, వాణి, వరాలు, శ్రీదేవి, లక్ష్మి,మాదవి,కవిత, శ్రీదేవి,దేవిక,వర్కింగ్ ప్రెసిడెంట్ మేడిశెట్టి రాము,ప్రసాద్ రావు, శ్రీనివాస్, మల్లేష్, రమణ,చంద్రమౌళి,తిరుపతి,నర్సింహా రెడ్డి, రవి,భాస్కర్ రావు,అవుదేశ్ నారాయణ, బంగారెడ్డి, పాత్రుడు,ఈశ్వరయ్య, పుల్లయ్య, కృష్ణ మూర్తి, సంజీవ రెడ్డి,మల్లయ్య, నాగేశ్వర్ రావు, మూర్తి,మహేందర్ సింగ్, ఉన్ని,రఫీ,కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 66 ఫిర్యాదులు

### ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ శాంతి వల్లూరు




**సంగారెడ్డి , అక్టోబర్ 28, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 66 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ లు చంద్రశేఖర్, మాధురి, డి ఆర్ ఓ పద్మజ రాణి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం

**శామీర్ పేట్, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి)**



శామీర్ పేట సెక్షన్ పరిధిలో విద్యుత్ అంతరాయం ఉంటుందని శామీర్ పేట విద్యుత్ ఏ ఈ రాఘవేందర్ రావు ఓ ప్రకటనలో సోమవారం పేర్కొన్నారు. మంగళవారం శామీర్ పేట విద్యుత్ సబ్స్టేషన్లో మరమత్తుల కారణంగా ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు. సెక్షన్ పరిధిలోని దేవర యాంజల్, పోతాయిపల్లి, తూముకుంట, మందాయపల్లి, అంతాయపల్లి, ఉప్పరపల్లి, శామీర్ పేట, బాబా గుడా, బొమ్మ రాసి పేట, పొన్నాల, ఉద్దమర్రి, తదితర గ్రామాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ చెప్పారు. ఈ విషయం విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని ఏఈ కోరారు.

# పదేళ్ల కేసీఆర్ పాలనంతా స్వర్ణయుగం

### కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తరిమికొట్టే రోజులు దగ్గరపడ్డాయి
### భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ ధ్వజం



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 28 (ప్రజాజ్యోతి):** తెలంగాణలో అరాచక పాలన నడుస్తుందని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి హయాంలో రాష్ట్రంలో అశాంతి, అభద్రత నెలకొన్నదని మండిపడ్డారు. అన్యాయంగా ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కావాలనే కుట్ర పూరితంగా కేసుల్లో ఇరికించేందుకు అడ్డమైన అక్రమాలన్ని చేస్తున్నారని విమర్శలు గుప్పించారు. భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నిస్తున్నందున ఆయనను అడ్డుకునేందుకు కేసులతో భయపెట్టాలని చూస్తున్నట్లుగా ఆరోపించారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి అక్రమాలను భారాస అడ్డుకొని తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఎక్కడ అక్రమ అరెస్టులు జరగలేదన్నారు. హైదరాబాద్ లో ఏనాడు 144 సెక్షన్ పెట్టలేదన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో ఇప్పుడు 144 విధించారన్నారు. ఇదేనా ప్రజా పాలన అంటే..? అని ప్రశ్నించారు. ఆంక్షలతో నిర్భందించి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని రవీందర్ యాదవ్ అన్నారు. పోలీసులను, వారి భార్యలను రోడ్డెక్కేలా చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కిందని ఎద్దేవా చేశారు. సచివాలయంలో సెక్యూరిటీ విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందిని తొలగించడం అన్యాయమన్నారు. కనీసం వాట్సప్ కూడా స్వేచ్ఛగా ఉపయోగించే పరిస్థితి లేకుండా వారిపై ఆంక్షలు పెట్టడాన్ని తప్పు పట్టారు. ప్రజా పాలన అని గొప్పగా చెప్పుకునే కాంగ్రెస్ పార్టీకి.. స్వేచ్ఛ లేకపోవడమే ప్రజా పాలనా అని ప్రశ్నించారు. ప్రతి రంగాన్ని రేవంత్ రెడ్డి దెబ్బ తీశారన్నారు. దేశంలోనే నెంబర్ 1గా ఉన్న తెలంగాణను సర్వ నాశనం చేసేలా నియంత పోకడలు అవలంభిస్తున్నారని రవీందర్ యాదవ్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి అని అన్నారు. ప్రజలు తిరగబడి తరిమే పరిస్థితులు కొని తెచ్చుకుంటున్నారని ఇప్పటికైనా పరిస్థితి చక్కదిద్దుకొని ప్రభుత్వము నడపాలని ఆయన అన్నారు.

# ప్రజావాణిలో పరిష్కారం అవుతున్న ధరణి పెండింగ్ సమస్యలు

### -కలెక్టర్ చొరవతో 9 ఏళ్లకు వారసులకు అందిన పట్టాదారు పాసుపుస్తకాలు.
### -ధరణి స్పెషల్ డ్రైవ్ లో రైతు సమస్య పరిష్కారం
### -సంతోషం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు



**సంగారెడ్డి , అక్టోబర్ 28 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** గ్రామీణ ప్రాంతాలలో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం ధరణి పోర్టల్ లో మాడ్యూల్ లలో సమస్య కారణంగా ఎన్నో ఏళ్లుగా గ్రామీణ ప్రాంతాల రైతుల సమస్యలు పరిష్కారానికి నోచుకోక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తెలంగాణ ప్రభుత్వం ధరణి సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమాల నిర్వహణ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలను చేపట్టింది. ఈ కార్యక్రమాలలో ఏళ్లుగా పరిష్కారం కాని సమస్యలకు అధికారులు పరిష్కరిస్తున్నారు. ఏళ్లుగా పరిష్కారం కానీ తమ సమస్యలు స్పెషల్ డ్రైవ్ ప్రజావాణి కార్యక్రమాల్లో పరిష్కారమైంతుందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అలాంటి సంఘటన ఒకటి ఇటీవల సంగారెడ్డి జిల్లాలో జరిగింది . సంగారెడ్డి జిల్లా మనూరు మండలం డప్పురు సుశీల 9 సంవత్సరాల క్రితం స్వర్గస్తులు అయ్యారు. ఆమెకు ఇద్దరు వారసులు అమృత్, ప్రేమ్ కుమార్ లు ఉన్నారు. సుశీల పేరు మీద గ్రామ శివారులో సర్వేనెంబర్ 36/ఏ ఏ/3 మూడులో 0.15 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. సుశీల మరణానంతరం ఆమె వారసులు అమృత్, ప్రేమ్ కుమార్ లు తమ తల్లి పేరు మీద ఉన్న భూమిని తమ పేరు పైకి మార్పిడి చేయాలని మన ఊరు తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. చట్ట ప్రకారం వీరిద్దరికీ తల్లి పేరు పైన ఉన్న ఆస్తి రావాల్సి ఉన్నప్పటికీ చట్టపరమైన వ్యవహారాలు, భూమి పంపకాలలో పారదర్శకత కోసం పాటించాల్సిన విధానాల కారణంగా వారికి భూమిపై చట్టపరంగా హక్కులు నమోదు కావడానికి 9 ఏళ్ల సమయం పట్టింది. ధరణి పోర్టల్ ద్వారా సరళీకరణ కోసం సుశీల వారసులు అక్టోబర్ 07- 2024 న ప్రజావాణి కార్యక్రమంలో తమ తల్లి పేరు పై ఉన్న ఆస్తిని తమకు చట్టపరంగా రావాల్సి ఉన్నప్పటికీ రెవెన్యూ సమస్యల కారణంగా తమ పేరు పైకి రెవెన్యూ అధికారులు మార్చడం లేదని తమ తల్లి పేరు పై ఉన్న భూమిని తమ పేరుపై కి మార్చాలని అమృత్, ప్రేమ్ కుమార్ దరఖాస్తు చేసుకున్నారు . ప్రజావాణి లో తమ వారసత్వాలకు సంబంధించిన ధ్రువపత్రాలను అధికారులకు సమర్పించారు.

లిక్షేత్రస్థాయి పరిశీలనతో సమస్య పరిష్కారం:- దరఖాస్తు స్వీకరించిన అధికారులు వారి సమస్య పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. రెవెన్యూ రికార్డుల పూర్తిగా పరిశీలించారు ఈ రికార్డులను పరిశీలించిన తర్వాత భౌతిక స్వాధీనతపై విచారణ చేపట్టారు ఇందులో భూమి అనుభవాలపై చర్చించడం స్థానిక ఆవరణలో పరిశీలించడం భూమి చుట్టూ ఉన్న రహదారులు పొరుగు వారితో సంబంధించి సమస్యలు ఉన్నాయా వంటి అంశాలు సైతం కచ్చితంగా ప క్షేత్రస్థాయిలో పరిశీలించి అమృత్ , ప్రేమ్ కుమార్ ను నిజమైన వారసులేనని సుశీల పేరు పైన ఉన్న ఆస్తి వారిద్దరికీ చెందాలని అధికారులు నిర్ధారణకు వచ్చారు .

లివారసులకు పట్టారు పాసుపుస్తకాలు అందించిన అధికారులు:- సమగ్ర విచారణ అనంతరం అధికారులు ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న వారి సమస్యకు చట్ట పరమైన పరిష్కారాన్ని చూపారు చివరకు రెవెన్యూ రికార్డుల లో ప్రేమ్ కుమార్ లకు 699, 700 ఖాతాలలో పేరు నమోదు చేసి వారికి పట్టాదారు పాసుపుస్తకాలు ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కానీ తమ సమస్య ధరణి పోర్టల్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో పరిష్కారం కావడం పట్ల రైతులు అమృత్ , ప్రేమ్ కుమార్ లు సంతోషం వ్యక్తం తమ సమస్య పరిష్కరించిన జిల్లా కలెక్టర్ గారికి రెవెన్యూ అధికారులకు, ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.

## ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తూ జనావాసలకు దూరంగా షాప్ లను ఏర్పాటు చేసుకోవాలి..

### జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్



**సంగారెడ్డి , అక్టోబర్ 28 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** దీపావళి పండుగ సందర్భంగా తాత్కాలికంగా టపాకాయల దుకాణాలను ఏర్పాటు చేసే వారు తప్పకుండా సంబంధిత పోలీస్ అధికారుల నుండి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ సూచించారు. అందుకు గాను సంబంధిత సబ్-డివిజన్ పోలీసు అధికారి కార్యాలయంలో సంప్రదించాలని అన్నారు. దుకాణదారులు ఎవరైనా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా టపాకాయల దుకాణాలను ఏర్పాటు చేసినట్లయితే వారిపై ఎక్స్ ప్లోజివ్ యాక్టు 1884 ప్రకారం కఠిన చర్యలు తీసుకొంటామని వెల్లడించారు.

టపాకాయల దుకాణాదారులు పాటించవలసిన నియమ, నిబంధనలు:

టపాకాయల దుకాణాలను నెలకొల్పే వారు తప్పక సంబంధిత పోలీసు అధికారుల అనుమతి పొంది ఉండాలి.

టపాకాయల దుకాణాలు ఖాళీ ప్రదేశాలలో జనావాసాలకు దూరంగా ఏర్పాటు చేసుకోవాలి. ఖాళీ ప్రదేశానికి సంబంధించిన స్థల యజమాని నుండి ఎన్.ఓ.సి సర్టిఫికేట్ పొంది ఉండాలి.

షాపుకు-షాపుకు మధ్య వ్యత్యాసం 3 మీటర్లు మరియు రెసిడెన్షియల్/గృహనిర్మాణలకు 50 మీటర్ల దూరంలో ఉండాలి.

్రజనాలు రద్దీగా ఉండే ప్రదేశాలలో ఎలాంటి టపాకాయల షాపులు ఏర్పాటు చేయరాదు.

టపాకాయల దుకాణాలలో ఫైర్ ఆక్సిడెంట్ కు సంబంధించి తక్షణం స్పందించే విధంగా ఫైర్ సేఫ్టీ పరికరాలు అందుబాటులో ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ గారు తెలియజేశారు.

## ప్రజా సమస్యలను త్వరితగతిగా పరిష్కరించాలని డిప్యూటీ కమిషనర్ కు వినతి

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 28(ప్రజా జ్యోతి ): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారంలో గల పలు కాలనీలలో వివిధ సమస్యలపై డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డికి వినతి పత్రం సమర్పించి సమస్యలను త్వరితగతిగా పరిష్కరించాలని కోరడం జరిగినది సానుకూలంగా స్పందించిన డిప్యూటీ కమిషనర్ త్వరలో సమస్యల పరిష్కారానికి ప్రయత్నం చేస్తామని చెప్పి తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో పి.ఎం రెడ్డి నగర్ కాలనీ ప్రెసిడెంట్ వెంకట స్వామి చిత్తారమ్మ దేవి నగర్ కాలనీ జాయింట్ సెక్రెటరీ వెంకటరామిరెడ్డి పాల్గొనడం జరిగినది.



## కాసాని వీరేశం ను కలిసినఆత్మకూరు (ఎం )నేతాజీ యువజన మండలిసభ్యులు.

**కుత్బుల్లాపూర్ అక్టోబర్28(ప్రజా జ్యోతి )**

తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన కాసాని వీరేష్ ముదిరాజును నేతాజీ యువజన మండలి సభ్యులు హైదరాబాదులోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అధ్యక్షులు ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించడం జరిగింది. ఎన్.వై ఎం ఆధ్వర్యంలో నిర్వహించే కబడ్డీ క్రీడలకు,క్రీడాకారులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని వీరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.వై ఎం మాజీ అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్ గౌడ్, దొంతర బోయిన భాస్కర్, సభ్యులు ఎలగందుల మహేష్, పలారం బండి మధు, మాటూరి గణేష్,యాస సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు





### - మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీమ్ భరత్

**చేవెళ్ల అక్టోబర్ 28(ప్రజా జ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర సమాచార రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను తెలంగాణ మినిస్టర్ క్వాటర్స్ లో ఘనంగా నిర్వహించారు. మంత్రి జన్మదిన వేడుకలకు చేవెళ్ల నియోజకవర్గ ఇన్చార్జ్ భీమ్ భరత్ పాల్గొని మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనను శాలువతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భవిష్యత్తులో ఉన్నతమైన పదవులు పొందాలని కోరారు. జన్మదిన వేడుకల్లో రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో కొండల్ యాదవ్, ఉపేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, ఇంద్రారెడ్డి, శరత్ రెడ్డి, రాజు, దయానంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.